ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
సోమవారం 06, మార్చి 2023 16 పేజీలు


2లో...

## గుండెపోటుతో ఇంటర్ విద్యార్థి మృతి

బోనకల్, మార్చి 5, ప్రభాతవార్త :
మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి మరీదు రాకేష్ (18) శనివారం రాత్రి గుండెపోటుతో మరణించిన సంఘటన చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మరీదు బీస్‌కి ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో ఒక కుమారుడు వ్యవసాయ పనిలో నిమగ్నం కాగా, రెండో కుమారుడు మరీదు రాకేష్ మధిరలోని ఓ ప్రయివేట్ జూనియర్

# మీ అహంకారాన్ని అణచడమే..

# మా అజెండా



### ఎన్ని పొత్తులు పెట్టుకున్నా మీరు ఇంటికే

**తిరుమలాయపాలెం, మార్చి 5, ప్రభాతవార్త :** మీరు ఎన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకున్నా.. ఎన్ని జెండాలతో కలిసి వచ్చినా మిమ్మల్ని ఇంటికి పంపడమే మా అజెండా అని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జెండా ఏదైనా మీ అహంకారాన్ని అణచడమే మా ఏకైక అజెండా అని అన్నారు. అటు బీఆర్ఎస్‌ను గద్దె దించడం.. ఇటు జిల్లాలోని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను ఇంటికి పంపడమే శ్రీనన్న కుటుంబ సభ్యుల లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం సమీపంలో ఆదివారం నిర్వహించిన శ్రీనన్న ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన వేలాదిమంది ప్రజల నుద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

2 లో..

బీఆర్ఎస్‌ను
గద్దె దించడమే లక్ష్యం
రూ.19వేల కోట్ల ప్రాజెక్టుకు
రూ.6వేల కోట్లు ఖర్చు చేశారు
సీతారామ ప్రాజెక్టు నీళ్లతో ఇక మీరు
కాళ్లు కడిగేదెప్పుడు
ప్రజలను మోసగించడంలో కేసీఆర్ గొప్ప హిప్నాటిస్ట్
మోసపోయింది చాలు.. ఇక మేలుకుందాం..
పాలేరు ఆత్మీయ
సమ్మేళనంలో పొంగులేటి


2 లో...

# బంగారు తెలంగాణ @ బస్తాల బడి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు సుపరిచితమైన గ్రామమిది. ప్రతీ సంవత్సరం గోదావరి వరదలు వస్తే మొట్టమొదటి సారిగా గోదావరి ముంపునకు గురయ్యే గ్రామం దుమ్ముగూడెం మండలంలోని ప్రగళ్ళపల్లి (సున్నంబట్టి) గ్రామం. గోదావరి వరదల సమయంలో ఆ గ్రామాన్ని సందర్శించని అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ లేరు. ఇటీవల సంబవించిన గోదావరి వరదల్లో గ్రామం పూర్తిగా గోదావరి వరదలకు మునిగి ఆ గ్రామంలో నివసిస్తున్న ప్రజలు కట్టుబట్టలతో బయటపడ్డారు. గోదావరి వరదలు తగ్గుముఖం పట్టిన అనంతరం ఆ గ్రామాన్ని సందర్శించిన అధికార, విపక్షాల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తుల సమస్యలు తీరుస్తామని హామీలు ఇచ్చారు. కానీ ఇంతవరకు వారు ఇచ్చిన హామీలు తీర్చకపోవడంతో ఆ గ్రామస్తులు దుర్భర జీవితాన్నే గడుపుతున్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు అని చెప్పుకునే నానుడికి ఆ గ్రామం దూరంగా ఉంది. ప్రాథమిక విద్యను అభ్యసించాల్సిన విద్యార్థులు ప్రాథమిక విద్య కోసం గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేక చిన్నపిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక పోతే



16లో...

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- అదనపు సీనియర్ సివిల్ జడ్జి నీరజ



## రూ. 6వేలతో సోలార్



### అబ్బురపరుస్తున్న రాము ప్రయోగం

చంద్రుగొండ, మార్చి 5 - ప్రభాతవార్త:
చంద్రుగొండ గ్రామానికి చెందిన దేవరపల్లి రాము చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో ఎలక్ట్రానిక్స్ షాప్ నిర్వహించుకుంటున్న రాము ఎలక్ట్రానిక్స్ వస్తువులు


2లో...

అమ్ముతూ రిపేర్ చేస్తూ ఉంటాడు. ఇదిలా ఉండగా మండలంలో కోతులు మనుషులపై చేస్తున్న దాడులను తట్టుకోలేక మండల ప్రజలు బెంబేలెత్తు పోతున్నారు. మండలం లో కోతుల నివారణ కోసం ఆర్థికంగా ఉన్న వారు తమ ఇండ్ల చుట్టూ సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు వేల నుంచి లక్షల వరకు ఖర్చు చేసి సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు వేల నుంచి



## 13 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు

పోలీస్ కమిషనర్

16లో...



## మీ అహంకారాన్ని అణచడమే మా అజెండా

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రం సుమారు రూ. 5లక్షల కోట్లు అప్పుల్లో కూరుకుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మనిషిపై రూ.1,35,000 అప్పు ఉందన్నారు. స్వరాష్ట్రం సాధించుకున్న సమయంలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఇప్పుడు అప్పులలో ఉందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో భారీ ప్రాజెక్టుగా చెప్పుకుంటున్న సీతారామ ప్రాజెక్టు నీళ్ళతో పాలేరు ప్రజలు కాళ్ళు ఎప్పుడు కడుగుతారో చెప్పాలని అధికార పార్టీ నేతలను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభల్లోనూ అసెంబ్లీ సాక్షిగా చేసిన వాగ్దానాలు అమలు కాలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ను నమ్మి టీఆర్ఎస్‌లో చేరానని, ఆ తర్వాత చెప్పిన మాటలు విని తనను ఇబ్బందులకు గురి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే దానికి సమాధానం చెబుతారని తెలిపారు. కేసీఆర్ మాయ మాటలు ప్రజలు నమ్మరని, రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో అధికార పార్టీని మట్టి కరిపించడమే లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తానని 2వ సారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇంతవరకు రూ. 5లక్షల మందికి రుణమాఫీ చేశారని, ఇంకా 31లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. ఇంకా ఎన్నికలకు 7నెలల సమయం ఉందని ఎప్పుడు రుణమాఫీ చేస్తారని ఆయన ప్రశ్నించారు.

ఎమ్మెల్సీ తాత మధుపై మద్దినేని బేబీ స్వర్ణకుమారి సంచలన వ్యాఖ్యలు

మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఎమ్మెల్సీ తాత మధుపై సంచనల వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రజల ఆదరణ పొందారన్నారు. దమ్ముంటే నీకు పదవులు ఎలా వచ్చాయో.... నాకు తెలుసు అని ఎవ్వరికి ఊడిగం చేసి పదవి సంపాదించావో...? ఎవ్వరికి పెగ్గు కలిపి జిల్లా అధ్యక్షుడు పదవి పొందావో...? తెలపాలన్నారు. సొంత గ్రామమైన ప్రిండిప్రోలులో ఒక వార్డుకి గెలవలేవని విమర్శించారు. పొంగులేటిపై విమర్శలు మానుకోవాలన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల నుంచి పార్టీలకు అతీతంగా భారీగా పొంగులేటి అభిమానులు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళనానికి చావా శివరామకృష్ణ రామసహాయం, నరేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల పరిధిలోని వేలాది మంది ప్రజలు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మద్దినేని బేబీ స్వర్ణకుమారి, చావా శివరామకృష్ణ, రామ సహాయం నరేష్‌రెడ్డి, బుర్ర రాజశేఖర్, వైరా నియోజకవర్గ అభ్యర్థి విజయబాయి, కార్పొరేటర్ దొడ్డ నగేష్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, తుళ్ళూరు బ్రహ్మయ్య, నెల్లూరు భద్రయ్య, వెంకట్‌రెడ్డి, కొడాలిబాబు, చెరువు స్వర్ణసుబ్రహ్మణ్యం, రవీంద్రబాబు,జీవన్‌రెడ్డి, శివసాగర్, అజ్మీర్ అశోక్, కిషోర్‌రెడ్డి, దుబ్బాకుల వెంకటేశ్వర్లు, ఎన్‌వి శేషు, కొప్పుల చంద్రశేఖర్, తంబూరు దయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ @ బస్తాల బడి

(మొదటి పేజీ తరువాయి..)

పౌష్టికాహారం అందించాల్సిన అంగన్‌వాడీ కేంద్రం ఒక చిన్న బరకాల అద్దె గుడిసెలో కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. దీంతో ఆ బరకాల మధ్య చిన్నారులు అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. ప్రగళ్ళపల్లి గ్రామంలో స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం సీఎస్ఐ వారి ఆధ్వర్యంలో ఒక ప్రాథమిక పాఠశాలను నిర్మించారు. కాలక్రమేణా పాఠశాల శిథిలావస్థకు చేరడంతో పాఠశాల మూతబడింది. గత కొన్ని సంవత్సరాలుగా ఆ గ్రామంలో బాలబాలికలు పాఠశాల లేకపోవడంతో సమీపంలో రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న బైరాగులపాడు గ్రామం వెళ్ళి ప్రాథమిక విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి వచ్చింది. తమ పిల్లలు బైరాగులపాడు పాఠశాలకు వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చే దాక తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఇక వర్షాకాలంలో అయితే సున్నంబట్టి గ్రామం చుట్టూ గోదావరి వరద చేరడంతో రెండు, మూడు నెలల పాటు విద్యార్థులు పాఠశాలకు వెళ్ళే మార్గం లేక ఇంటి వద్దనే ఉండాల్సిన పరిస్థితి పరిస్థితి ఏర్పడింది. సున్నంబట్టి గ్రామంలో సుమారు 120 కుటుంబాలు ఉండగా 300ల మంది జనాభా కలిగి ఉంది. ఆ గ్రామంలో అంగన్‌వాడీ విద్యను అభ్యసించే పిల్లలు సుమారు 15 మంది ఉండగా ప్రాథమిక పాఠశాలకు బైరాగులపాడు వెళ్ళే పిల్లల సంఖ్య సుమారు 20 నుండి 25 వరకు ఉన్నారు. మండలంలోని 37 గ్రామపంచాయతీలు ఉండగా అందులో ప్రగళ్ళపల్లి ఒక గ్రామపంచాయతీ. పేరుకే గ్రామపంచాయతీగా ఉన్న ప్రగళ్ళపల్లి గ్రామంలో ప్రాథమిక విద్యను అభ్యసించేందుకు పాఠశాలను నిర్మించాలని ఆ



గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు. చాలా మంది విద్యార్థులు రెండు కిలోమీటర్ల మేర బైరాగుల పాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్ళుటకు ఆసక్తి కనపరచగా ఇంటి వద్దనే ఉంటున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

**-ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ భవనాలను నిర్మించాలి**

దుమ్ముగూడెం మండలంలోని ప్రగళ్ళపల్లి (సున్నంబట్టి) గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం, అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించాలని ఆ గ్రామస్తులు అయిన అర్జున్‌రావు, కొండాకృష్ణ, కట్టెబోయిన రాజు, కానుకుల వెంకటేశ్వర్లు, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ గోడును విని తమ పిల్లల భవిష్యత్తు కోసమైనా అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను నిర్మించి ఉపాధ్యాయ సిబ్బందిని నియమించాలని ముక్తకంఠంతో గ్రామస్తులు కోరుతున్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలోనే మహిళలకు మహర్ధశ



### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు రూరల్,మార్చి05,ప్రభాతవార్త**

సీఎం చంద్రశేఖర్‌రావు పాలనలోనే మహిళలకు మహర్ధశ కలిగిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళాదినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మహిళా సాధికారత కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళా దినోత్సవం కానుకగా రాష్ట్రంలో మహిళా ఆరోగ్యపథకాన్ని తెస్తుందన్నారు. అభయహస్తం మహిళల్లో అర్హులైన వారందరికి పెన్షన్‌లు ఇవ్వాలని సీఎం నిర్ణయించారన్నారు. మహిళల అభివృద్ధితోనే దేశప్రగతి పురోగతి జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా డ్వాక్రాసంఘాల బలోపేతం మనరాష్ట్రంలోనే జరిగిందన్నారు. మహిళాదినోత్సవం సందర్భంగా ఈ నెల 8న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న 500 మందికి కుట్టమిషన్‌లు, సర్టిఫికెట్ల పంపిణీ చేస్తామన్నారు. అలాగే తనను ఇంతగా ఆదరించి గెలిపిస్తున్న నియోజకవర్గంలోని మహిళలను కాపాడుకునే బాధ్యత తనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులు, పార్టీ మహిళా విభాగం నేతలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఇంటర్ విద్యార్థి మృతి

(మొదటి పేజీ తరువాయి..)

కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. కాలేజికి వెళ్ళి వచ్చిన అనంతరం ఇంట్లో రాత్రి ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందాడు. చేతికొచ్చిన కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.

## రూ. 6వేలతో సోలార్

(మొదటి పేజీ తరువాయి..)

లక్షల వరకు ఖర్చు చేసి సోలార్ ఏర్పాటు చేసుకుంటున్నారు. అంత స్థోమత లేని వారు కోతులు చేస్తున్న దాడులతో జీవనం సాగిస్తున్నారు. కోతుల నివారణ కోసం అధికారుల దగ్గర నుంచి నాయకులు వరకు ఎవరికి చెప్పినా ఫలితం లేకపోవడంతో దాదాపు ఇండ్లకు సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలోనే రాము తన ఇంటికి కూడా కోతుల నివారణ కోసం సోలార్ టెక్నీషియన్లను సంప్రదించగా ఒక్కో మీటర్‌కు ఖర్చు రూ.వెయ్యి పైగా ఖర్చు వస్తుందని తెలిపారు. రాము ఇంటికి సుమారు 60 నుంచి రూ.70 వేల వరకు ఖర్చు వస్తుందని తెలపడంతో అంత ఖర్చు పెట్టడానికి ఇష్టపడని రాము అసలు ఎంత ఖర్చు అవుతుందని యూట్యూబ్‌లో చెక్ చేయగా ఇంటికి పెట్టే సోలార్‌కు సంబంధించిన పరికరాన్ని రేట్లు పరిశీలించిన రాము ఆన్‌లైన్‌లో కూడా పరిశీలించారుర. అనంతరం ఎలాగైనా అతి తక్కువ ఖర్చుతో తన ఇంటికి సోలార్ ఏర్పాటు చేయాలని పట్టుదలతో ఆలోచన చేశారు. మార్కెట్‌లో దొరికే జీ వైర్ అలానే ఫ్లెకీనసేలుఅంటించేందుకు ఉపయోగించే స్కేర్ పైపులను డీసీ పవర్ వచ్చే విధంగా సోలార్ బదులు పనికిరాని మస్కిటో దోమల బ్యాటును ఉపయోగించి దానిలో నుంచి వచ్చే డీసీ పవర్‌ను వైర్లకు అమర్చడంతో సేమ్ సోలార్‌తో వచ్చే డీసీ పవర్ రావడంతో ఆ సైడ్ వచ్చిన కోతులకు దోమల బ్యాట్‌కు వచ్చే విధంగా మాదిరిగానే ఆ ఇంటి పరిసరాలకు రాకపోవడంతో రూ.60 వేలు ఖర్చుతో ఏర్పాటు చేయాల్సిన సోలార్‌ను కేవలం రూ.6 వేలు లోపే కోతులు నుంచి రక్షించుకునే విధంగా ఏర్పాటు చేయడంతో చుట్టు పక్కల మహిళలతో పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అతి తక్కువ ఖర్చు కావడంతో వారు కూడా ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు.

**– రూ.60 వేలు పెట్టలేక ఆలోచన చేశాను : రాము**



ఇంట్లో కోతులతో చికాకుతో పాటు దాడులు తట్టుకోలేక సోలార్ పెట్టేందుకు సంబంధిత సోలార్ టెక్నీషియన్ సంప్రదించగా ఒక్కో మీటర్‌కు ఖర్చు వెయ్యికి పైగా ఖర్చు వస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.60 వేలకు పైగా ఖర్చు వస్తుంది. అంత ఖర్చు పెట్టలేక వారం రోజులు ఆలోచన చేయగా ఓ రోజు యూ ట్యూబ్‌లో ఇంటికి సోలార్ పెట్టేందుకు కావాల్సిన వస్తువులన్నీ పరిశీలించగా అన్ని మార్కెట్‌లో దొరికే వస్తువులు కాబట్టి పోయిన ఆదివారం ఇంట్లోనే ఉండి ఇంటి మొత్తానికి సోలార్ మాదిరిగానే వైర్లను ప్లస్ మైనస్‌పలవకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఛార్జింగ్ చేసిన దోమల బ్యాట్ వైర్లతో డీసీ పవర్ సరఫరా ఇవ్వడంతో కోతులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. కేవలం నాకు మాత్రం రూ.3 వేలు లోపే ఖర్చు వచ్చిందన్నారు. దోమల బ్యాట్‌ను లోపల పట్టుకుంటే ఏ విధంగా షాక్ వస్తుందే అదే విధంగా షాక్ వస్తుంది. కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ బ్యాట్‌ను ఛార్జింగ్ చేసే సమయం తప్ప మిగిలిన సమయంలో విద్యుత్‌తో ఎలాంటి పని లేకుండా అమర్చడం జరిగిందన్నారు.

**– తక్కువ ఖర్చుతో తయారు చేశారు : రాయల పద్మ**



కోతులు చేస్తున్న చికాకు అంతా ఇంతా కాదు. వాటిని నివారణ కోసం మండలంలో కొందరు లక్ష రూపాయలకు పైగా వెచ్చించి ఇంటి చుట్టూ సోలార్ ఏర్పాటు చేసుకుంటే రాము మాత్రం తన మంచి ఆలోచనతో అతి తక్కువ అంటే రూ.50 వేలు ఖర్చు వస్తున్న సోలార్ కేవలం 5 వేలలోపే సోలార్ ఇంటికి అమర్చి అతి తక్కువ ఖర్చుతో తయారు చేయడం వల్ల తాము కూడా ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇలా చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరో వారంలో మేము కూడా ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు.

**– రాము ఆలోచనకు తిరుగులేదు : జి.ధనలక్ష్మీ**



త్వరలో మేము కూడా మా ఇంటికి కోతుల నివారణ కోసం రాము తన ఇంటికి అతి తక్కువ ఖర్చుతో కోతుల నివారణ కోసం ఏర్పాటు చేసుకున్న సోలార్ వలె ఏర్పాటు చేసుకున్న సోలార్‌ను మేము కూడా మా ఇంటికి ఏరఆ్పటు చేసుకుంటాం. తక్కువ ఖర్చు కావడంతో మా ఇంటికి పెట్టుకునేందుకు ముందుకు వచ్చామన్నారు.

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోరా?




**ఖమ్మం, ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని రఘునాథపాలెం మండలంలోని కోయచెలక, శివాయిగూడెం, పువ్వాడ ఉదయ్‌నగర్ ప్రాంతంలో ఉన్నప్రభుత్వ భూములను కొంతమంది నాయకులు అధికారపార్టీ ముసుగులో అన్యాక్రాంతం చేస్తున్నారని ఆదివారం ఇక్కడ జరిగిన బిసి, ఎస్, సి, ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్య వేదిక సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. సంఘకార్యాలయంలో జరిగిన సమావేశంలో సంఘం జిల్లా చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు మాట్లాడుతూ కోయచెలక రెవెన్యూసర్వేనెంబర్ 192, రఘునాథపాలెంలో 39 సర్వే నెంబర్‌లో యథే చ్ఛగా భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, దీని పై సంఘం అనేక సార్లు జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు, జిల్లా రెవెన్యూ అధికారులు వినతి పత్రాలు అందచేసినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో మరింతగా ఆక్రమణదారులు రెచ్చి పోయి తమ ఆక్రమణలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నా రన్నారు. ఈ విషయపై ప్రభుత్వయంత్రాంగం తగుచర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల సంఘం ఆధ్వర్యంలో దశలవారిగా ఆందోళన చేస్తామని ప్రకటించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ సంఘం క్రియాశీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ కె.వి.తోపాటు కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్లు భాదావత్ భద్రునాయక్, షేక్ అబ్దుల్ రహమాన్, పెరుగు వెంకటరమణ, నజీమ, సంజీవరాఉవ, షేక్ మస్తాన్, దొడ్డా శ్రీనివాస్‌రెడ్డి, దాసరి శ్రీను, అచల్, సోమరాజు, ఉపేంద్ర నాయక్, రమ్య, చంద్రశ్రీ, శంకర్, గాదరి బాబు,జింగిపల్లి రవి, చింతపల్లి వెంకటేశ్వర్లు నాగలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత

## -200ల మంది పోలీసుల బలగాలతో బందోబస్తు -ఏసీపీ రామానుజం



**సత్తుపల్లి, ప్రభాతవార్త :**

నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో వేంచేసి ఉన్న పురాతన శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కల్లూరు ఏసీపీ బొజ్జ రామానుజం తెలిపారు. ఆదివారం నుండి బుధవారం వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు పక్క జిల్లాలైన కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి రోజుకు 15వేల మంది భక్తులు సందర్శించనున్న దృష్ట్యా ఈ దేవాలయం వద్ద ఎవరికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు భద్రతను ఏర్పాటు చేసినట్లు ప్రభాతవార్తతో ఆయన తెలిపారు.

గత రెండేళ్ళ నుండి కరోనా ప్రభావం మూలంగా బ్రహ్మోత్సవాలు జరుగని కారణంగా ఇప్పుడు పెద్ద ఎత్తున ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం కమిటీ ఏర్పాటు చేసింది. ఈ బ్రహ్మోత్సవాలలో వివిసీలు ప్రముఖ పారిశ్రామిక వేత్త హెట్రోడర్ అధినేత సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల అధినేత రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధిరెడ్డి, మరో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో పాటు ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో పాటు మరికొంతమంది ప్రముఖులు బ్రహ్మోత్సవాలకు రానున్న దృష్ట్యా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏసీపీ రామానుజం చెప్పారు. కల్లూరు సబ్‌డివిజన్‌తో జిల్లా నలుమూలల నుండి 200ల మంది పోలీసు సిబ్బంది ఈ నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ బందోబస్తుకు సత్తుపల్లి టౌన్, రూరల్ సీఐలు టి.కరుణాకర్, సీ.హెచ్.అనుప్‌తో పాటు మరో సీ.ఐ, ఎస్సైలు ఏడుగురు, హెడ్‌కానిస్టేబుల్స్ నలుగులు, ఏఎస్సైలు 12 మంది, 86 మంది పీసీలు, 10 మంది ఉమెన్ పీసీలు, 40 మంది హోంగార్డ్స్, వీరితో పాటు 100 మంది వాలంటీర్లు, ప్రైవేటుగా మరో 40 మంది ప్రైవేటు సిబ్బంది కూడా ఈ బ్రహ్మోత్సవాలలో సేవలు అందించనున్నారని ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాలతో పాటు ఒంగోలు జాతి ఎద్దుల పోటీలు, పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహకులు ఏర్పాటు చేసిన దృష్ట్యా పెద్ద ఎత్తున రైతులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున హాజరవుతున్న దృష్ట్యా పోలీసులు కూడా అదే స్థాయిలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కూడా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఏసీపీ రామానుజం తెలిపారు. ఈ నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు, ఎద్దుల పోటీలు, పురుషుల వాలీబాల్ పోటీలకు ప్రథమ పోలీసులు సహకరించాలని, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఏసీపీ రామానుజం కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## రాయల నర్సయ్య మృతి తీరని లోటు



**కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సీనియర్ జర్నలిస్టు రాయల బిక్షమయ్య తండ్రి రాయల నర్సయ్య మృతి తీరని లోటు అని మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.ఆదివారం నిర్వహించిన నర్సయ్య దశదినకర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.నర్సయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, శ్యామ్, శరత్, బండి ఉపేందర్, లచ్చినర్స్, శ్రీను, వీరబాబు, వెంకటరాములు, శివ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాయల కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ రామచంద్రనాయక్



**కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:**

ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ భూక్యా రామచంద్రనాయక్ కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ రాయల బిక్షమయ్య తండ్రి రాయల నర్సయ్య దశదిన కార్యక్రమానికి ఆదివారం హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, యూత్ నాయకులు మాలోత్ బావుసింగ్, దొడ్డ వేణు, శివరాత్రి చిన్నబాబు, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు, బత్తుల ఉపేందర్,దొడ్డ నరేష్, బత్తుల నాగరాజు, శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# హోళీ పండుగ అంటే అందరికీ ఆనందమే

**కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:**

హోళీ పర్వదినం ప్రతి సంవత్సరం పాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు.చతుర్దశి నాడు కాముని దహనం జరిపి మరుసటి రోజు పాల్గుణ పౌర్ణమి రోజు హోళీ పండుగను జరుపుకుంటారు.దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా వైభవంగా జరుపుకుంటారు. పాల్గుణ మాసంలో వచ్చే పండుగ కాబట్టి పూర్వం ఈ పండుగను వసంతోత్సవం పేరిట జరుపుకున్నారు.దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇది ఒకటి.హోళీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అర్థం.పురాణాలు ఏం చెబుతున్నాయి...?హిరణ్య కశ్యపుని సోదరి హోళిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమౌతుంది.ఆ రాక్షసి చనిపోయిన రోజును పురస్కరించుకుని హోళీ పండుగను నిర్వహిస్తారని కొందరంటారు.ఇంకొందరు పాల్గుణ పౌర్ణమి నాడు కాముని పున్నమి పేరిట సంబురాలు జరుపుకుంటారు.సతీవియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు.దీంతో పార్వతీదేవిపై పరమశివుడి దృష్టి



నిలిచేలా చేయమని మన్మథుని సాయం తీసుకున్నారు.మన్మథుడు శివుడిపైకి పూల బాణాన్ని ప్రయోగించి తపోభంగం కలిగించాడు.తపో భంగంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు.అలా కోరికలు దహింపచేసిన రోజు కావడం వల్ల ఆ రోజు కామదహనం పేరుతో మన్మథుడి బొమ్మను గడ్డితో చేసి తగులబెడతారు.

శాస్త్రీయ కారణాల వల్ల ఏం తెలుస్తోంది...? శాస్త్రీయ కారణాల గురించి చెప్పుకుంటే వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వేడికి



మారుతుంది.దీని వల్ల వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయి.కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతఉందనేది ఒక వాదన.కుంకుమ, పసుపు, బిల్వాలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషద వనమూలికలను తయారు చేస్తారు.తడి రంగుల కోసం,మోదుగ పువ్వుల్ని రాత్రంతా మరిగించి అవి పసుపు రంగులోకి మారేంత వరకు ఉంచుతారు.అది ఔషద లక్షణాలు కలిగి ఉంటుంది.అందుకని సహజమైన రంగు పొడులను చల్లుకోవడం వల్ల ఔషధంగా పనిచేస్తుందని అర్థం.సహజ రంగులు ఆరోగ్యదాయకం, ప్రస్తుత కాలంలో కెమికల్స్ లేని రంగులతో మన పూర్వీకులు సూచించిన విధంగా సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవడం ఆరోగ్యదాయకం.కామేపల్లి మండలం తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హోళీ వేడుకలు ఆరంభం కావడంతో సందడి నెలకొంది.ఈ పండుగ అంటే అందరికీ ఆనందమే...కానీ స్వయం కృతాపరాధం వలన ఇబ్బందులు కొని తెచ్చుకోకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచి.మనం ఆరోగ్యంగా ఉంటే రోజు పండుగనే అని కామేపల్లి మండల వ్యవసాయాధికారి బి.తారాదేవి ఆదివారం తెలిపారు.హోళీ వేడుకల్లో ప్రకృతి రంగులు వినియోగంతో ప్రయోజనాలు మెండుగా ఉన్నాయని పైగా ఆరోగ్యంతో పాటు ఆనందం కలుగుతుందన్నారు. రసాయనాల రంగుల వాడకంతో అనారోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయన్నారు.సహజ సిద్ధమైన రంగుల వాడకం అన్ని విధాల శ్రేయస్సుకరం అన్నారు.

# బ్లడ్‌బ్యాంక్ కేరాఫ్ బాలు...

- సేవలో... నిరంతర శ్రామికుడు ఈ బడి పంతులు
- సామాజిక సేవలో దూసుకెళ్తున్న టీచర్ బాలు
- యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ
- పేరుతో రక్తదానాలు
- ఇప్పటి వరకు 15 వేల మందికి రక్తదానం
- హీరో సోనూసూద్, ఐపీఎస్ అధికారుల ప్రశంసలు
- ఏడేళ్లు పూర్తి చేసుకొని ఎనిమిదో ఏటలోకి అడుగు







<u>కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త:</u>
పక్కింటోళ్లకు కష్టం వస్తే పలకరించడానికే ఆలోచిస్తున్న కాలం.. ఎదురింట్లో ఆపదలో ఉంటే తప్పించుకుంటున్న రోజులివి... స్వార్థం తప్ప సాయమనే మాటనే మర్చిపోయిన సమాజంలోతనవంతుగా ఏదైనా చేయాలని, రక్తదాతల కోసం ఎదురుచూసే వారికి నేనున్నా అంటూ అందరికీ భరోసా కల్పిస్తూ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు మన బడిపంతులు బాలు సార్... ఒంటరిగా ప్రారంభించి జిల్లా దాటి, రాష్ట్రాలు దాటి నేడు దేశంలో ఎక్కడ సహాయం కావాలన్నా చేయగల స్థాయికి చేరాడు జిల్లాలోని సుజాతనగర్ మండలం సర్వారం పంచాయతీ కోయగూడెంకు చెందిన ఈ ఉపాధ్యాయుడు జర్పుల బాలు అలియాస్ భిక్కులాల్. బ్లడ్ డోనర్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసి ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఎనిమిదో సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా తన ఆనందాన్ని ఆయన 'ప్రభాతవార్త'తో పంచుకున్నారు. ఈ మధ్య రెండు తెలుగు రాష్ట్రాల్లో బెస్ట్ సోసల్ సర్వీస్ చేసే వారికి, రైతులకు, మాజీ సైనికులకు, డాక్టర్లకు, నర్సులకు, పోలీసులకు, పారిశుధ్య కార్మికులకు, ఉపాధ్యాయులకు, రక్తదాతలకు, ప్రకృతి ప్రేమికులకు, ఫుడ్ డొనేసన్ చేసే వారిని, ఇతర సోషల్ సర్వీసెస్ చేసే వారిని దంపతుల వారీగా ఘనంగా సన్మానించారు. పేద విద్యార్థులకు మెటీరియల్స్ పంచుతుంటారు. నిరుపేదలకు దుస్తులు, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా కార్యక్రమాలు చేస్తుంటారు. ఇవన్నీ తన సొంత ఖర్చులతోనే చేయడం విశేషం. రక్తదాతల ప్రాముఖనయతను తెలియజేయడానికి వివిధ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కళాశాలల్లో విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు అన్ని ప్రాంతాల్లో 15000 మందికి రక్తదానం చేయించగలిగారు. వీరి సేవలను గుర్తించి వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎన్‌జీవోలు పలు అవార్డులతో సన్మానించడమైంది. ఇప్పుడు అవార్డులు తీసుకోవడమే కాదు బెస్ట్ సోషల్ సర్వ్ చేసే వారికి అవార్డులు కూడా ఇస్తున్నారు.

**- మెగాస్టార్ స్ఫూర్తితోనే మరింత ముందుకు...**

ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న బాలుకు మొదటి నుంచి సేవా కార్యక్రమాలపై మక్కువ ఎక్కువే. అయితే మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి స్ఫూర్తిగా తీసుకొని తాను కూడా ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతోనే బ్లడ్ డోనర్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనం చేసే చిన్న సాయం మరొకరి అవసరాన్ని తీరిస్తే అందులో కలిగే సంతృప్తి మరెందులోనూ ఉండదని ఆయన భావిస్తుంటారు. తన తండ్రికి, తల్లికి అత్యవసరంగా రక్తం కావాల్సి వచ్చిన సందర్భాల్లో ఎన్నో ఇబ్బందులు పడ్డానని, అటువంటి ఇబ్బందులు మరో రోగి బందువులు పడకూడదనే భావనతో యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉభయ రాష్ట్రాల నుంచి రక్తదాతలను ఈ క్లబ్‌లో సభ్యులుగా చేర్చుకుంటున్నారు. అత్యవసర పరిస్థితిలో ఎవరైనా రోగికి రక్తం కావాల్సి వస్తే ఆ సమాచారాన్ని దాతలకు, ఇటు సహాయకులకు సమాచారం క్షణాల్లో చేరవేస్తున్నారు. ఇందుకోసం ఏడాదిగా ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తం అవసరం ఉన్నవారెవరైనా ఈ గ్రూప్‌ను సంప్రదిస్తే వెంటనే దాతలకు సమాచారం చేరుతుంది.



ఈ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ వాట్సాప్ గ్రూప్ వేదికగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పాండిచ్చేరి, ముంబాయి, బెంగుళూరు ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఎంతో మంది అత్యవసర రోగులకు రక్తాన్ని అందించారు. ఇప్పటి వరకు తన క్లబ్ సబభునయల వితరణ, సమాచారం ద్వారా సుమారు 15 వేల మంది రోగులకు రక్తం అందించినట్లు వెల్లడించారు.

**- ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం...**

యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలు కేవలం ఒక గ్రామానికో, జిల్లాకో, రాష్ట్రానికో పరిమితం కాదని చెప్పడానికి ప్రతీ వార్షికోత్సవానికి ప్రముఖులను ఆహ్వానించి డోనర్లు, వివిధ ప్రాంతాల్లో సోషల్ సర్వీసులు చేస్తున్న వారి సేవలను గుర్తించి సన్మానాలు చేయిస్తున్నారు. ఇందులో భాగంగా గత ఏడాది ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ప్రముఖ సినీ హీరో సోనూసూద్, మాజీ ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణలను ఆహ్వానించి వారి చేతుల మీదుగా డోనర్లను సన్మానించారు. ప్రతీ ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఎవరో ఒక ప్రముఖులను ఆహ్వానించి డోనర్లను సన్మానించడం పరిపాటిగా మారింది. ఈ మధ్య రెండు తెలుగు రాష్ట్రాల్లో బెస్ట్ సోసల్ సర్వీస్ చేసే వారికి, రైతులకు, మాజీ సైనికులకు, డాక్టర్లకు, నర్సులకు, పోలీసులకు, పారిశుధ్య కార్మికులకు, ఉపాధ్యాయులకు, రక్తదాతలకు, ప్రకృతి ప్రేమికులకు, ఫుడ్ డొనేసన్ చేసే వారిని, ఇతర సోషల్ సర్వీసెస్ చేసే వారిని దంపతుల వారీగా ఘనంగా సన్మానించారు.

**- 15 వేల మంది వరకు రక్తాన్ని అందించాం:** జర్పుల బాలు అలియాస్ భిక్కులాల్, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసి ఏడేళ్లు పూర్తి అయింది. ఎనిమిదో సంవత్సరంలోకి అడుగు పెట్టాము. ఇప్పటి వరకు 15 వేల మందికి రక్తాన్ని అందించారు. నిరుపేదలకు ఆర్థిక సహాయం, ఉచితంగా వైద్యం చేయిస్తున్నాం. అన్ని రాష్ట్రాల్లో బ్లడ్ సర్వీసులు చేయడం, మెగాస్టార్ చిరంజీవి అన్నయ్య స్ఫూర్తితో ఏడేళ్లుగా రక్తాన్ని అందిస్తూనే ఉన్నాం. ఉపాధ్యాయ వృత్తితో పాటు సమాజ సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. అందరి సహకారంతోనే ఈ సక్సెస్. రక్త కొరత లేని సమాజాన్ని తయారు చేయడం, ప్రతీ ఇంట్లో రక్త దాతను తయారు చేయడం నేను చేపట్టబోయే కార్యక్రమం.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలి

**-సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్**

<u>ప్రభాతవార్త‌ప్రతినిధి- హన్మకొండ:</u>
కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడి ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి సామాన్య ప్రజల బ్రతుకులు చిన్నా భిన్నం అవుతున్నాయని హనుమకొండ జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మాసాగర్ మండలంలోని కరుణాపురం హైవే సర్వీస్ రోడ్డుపై ధర్మసాగర్ సిపై మండలం కార్యదర్శి బట్టు మల్లయ్య



ఆధ్వర్యంలో సిపిఐ కార్యకర్తలు ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలుపుతూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. అంతేగాక పెట్రోల్ డిజిల్ ధరలు పెంచడంతో అన్ని రకాల వస్తువులపై భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధరలను తగ్గించక పోతే రాన్ను ఎన్నికల్లో బిజెపి గద్దెదిగడం ఖాయమని, ఇప్పటికైనా ధరలను నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెండ్యాల గ్రామ శాఖ కార్యదర్శి గోకుల రాజయ్య, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మాలోతు శంకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి, రీల్ పూర్ణచందర్, స్వరూప, లావణ్య, రాజాపురత్నం, దేవయ్య, ఎనగందుల రాజు, రాజారపు రాజు, సుమన్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్‌రావు మృతి జర్నలిజానికి తీరని లోటు

<u>ప్రభాతవార్త‌ప్రతినిధి- హన్మకొండ:</u>
సీనియర్ జర్నలిస్టు టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి మారబోయిన సుధాకర్‌రావు గుండుపోటుతో శనివారం రాత్రి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆదివారం సుధాకర్‌రావు మృతదేహును జర్నలిస్టుల సందర్శన కోసం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో కొద్ది సేపు ఉంచారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, వేముల నాగరాజు, బొల్లారం సదయ్యలు, ప్రెస్‌క్లబ్ తరుపున 25వేల రూపాయలను ఆర్థిక సహాయం సుధాకర్‌రావు కుటుంబ సభ్యులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహాత్ అలీ, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ కోశాధికారి రాజేష్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గాదిపెల్లి మధుగౌడ్, నాయకులు దాసరి కృష్ణారెడ్డి, హన్మకొండ అధ్యక్ష కార్యర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు, శ్రీరామ్‌చందర్‌రావు, సంతాపం తెలిపారు.

## అమ్మా ఫౌండేషన్ చైర్మన్ నందిని ఆశీర్వాచనం



*బోనకల్, మార్చి 5, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామానికి చెందిన మర్రి ఇది వెంకన్న నారాయణ రాజకుమారీల కుమార్తె సౌమశ్రీ ప్రతాన వేడుకకు మధిర శాసనసభ్యులు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, బోనకల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్‌కుమార్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు మరీదు వెంకయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాసరావు, శ్రీపాటి నాగరాజు, మరీదు రోశయ్య, ప్రసాద్, మందా నర్సింహారావు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## తెదేపాకు పూర్వవైభవం తెద్దాం...



*బోనకల్, మార్చి 5, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఆళ్ళపాడు, రాయన్నపేట, కలకోట గ్రామాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని శనివారం నియోజకవర్గం కోఆర్డినేటర్ వాసిరెడ్డి రామనాథం ప్రారంభించారు. గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి రూపొందించడం జరిగిందని, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టి కరపత్రాలు పంచుతూ సభ్యత్వాలను చేర్పించాలన్నారు. రెండు దశాబ్దాల పాటు తెలుగుదేశం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రావుట్లసత్యనారాయణ,రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్‌బాబు, జిల్లా నాయకులు నందమూరి సత్యనారాయణ, మైనేని రవికుమార్, దేవబత్తిని వెంకట్, ఆళ్ళపాడు గ్రామ నాయకులు మరీదు బరకయ్య, తాళ్ళూరు పిచ్చయ్య, పారా కోటయ్య, సాంబయ్య, రాయన్నపేట గ్రామ తెలుగుదేశం నాయకులు తూము పురుషోత్తం, మందా నరేందర్, పారా వెంకటేశ్వర్లు తోటకూర వెంకటేశ్వర్లు, మందా సురేందర్, తోటపల్లి సరేష్, తోటపల్లి సతీష్, యంగల రాజు, చావా శేషగిరిరావు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా 1991 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

అడ్డగూడూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 32 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే చోట కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పూర్వ మిత్ర బృందం అనుకున్నారు. తమ తమ అనుభవాలను స్నేహితులు పంచుకున్నారు. ఒక్కొక్కరు వారి కుటుంబ నేపథ్యం, పిల్లలు, చేస్తున్న పని, చదువుకున్న రోజుల్లో వాళ్ళు చేసిన అల్లర్లు చిలిపిచేతలు, జ్ఞాపకాలను పంచుకున్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రమించిన ప్రతి మిత్రునికి ఒకరికి ఒకరు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. పట్టుదలతో శ్రమను ఓడ్చి ఇంతటి కార్యక్రమాన్ని నిర్వహించడం అందరినీ



ఒకచోట కలవడం సంతోషంగా ఉందని, మహిళలైన అలనాటి స్నేహితురాళ్ళు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మరోసారి స్నేహ బంధాన్ని ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా రెన్యువల్ చేసుకున్నట్లు అయిందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సాధకబాధకాలు ఇటీవల వచ్చిన సోషల్ మీడియా వేదిక వాట్సాప్ గ్రూప్ ద్వారా మిత్రుల వివరాలు సేకరించి వాట్సాప్ గ్రూపు ద్వారా దొరుకుతుందని ఏ రోజు ఊహించుకోలేదని అలనాటి మిత్రులు చర్చించుకున్నారు. ఏది ఏమైనా తాము ఈ స్థాయికి ఎదగడానికి దోహదపడిన అలనాటి ఉపాధ్యాయులను సాల్వాలతో జ్ఞాపికలతో సత్కరించుకుని గౌరవించి తమను ఒక గమ్యంలో పెట్టినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 1990-91 పూర్వ విద్యార్థులు సమస్యలు ఉన్నట్లయితే ఒకరినొకరు ఆదుకొని స్నేహ సంబంధాన్ని కొనసాగించుకోవాలని ప్రతి ఏడు ఇలాంటి ఆత్మీయ సంబంధాన్ని తెలిపే కార్యక్రమాన్ని కుటుంబ సమేతంగా జరుపుకునే అవకాశం కల్పించాలని ఒకరినొకరు వేడుకున్నారు.

## రహదారిపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంట

*బోనకల్, మార్చి 5, ప్రభాతవార్త :*



బోనకల్ మండల కేంద్రంలోని బ్రిడ్జి కింద బోనకల్, జగ్గయ్యపేట వెళ్ళే మెయిన్ రహదారిపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంట ఏదైనా ప్రమాదం జరిగితే దీనికి బాధ్యులు ఎవ్వరు...? ఆర్ అండ్ బి అధికారులు, గ్రామపంచాయితీ అధికారులు దీనిపై తక్షణమే అధికారులు చర్యతు తీసుకొని మరమ్మత్తులు చేయించవల్సిందిగా వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# రామచంద్రారెడ్డి సేవలు మరువలేనివి

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

భూధాన్‌పోచంపల్లిలోని వినోభ రామచంద్రారెడ్డి ఆశ్రమంలో రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో పట్టణంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖుల ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. ఆనాడు రామచంద్రారెడ్డి చేసిన సేవలు మరువలేనివని, అన్ని వర్గాల ప్రజలకు 100 ఎకరాల భూమిని ధానం చేసిన మహానుభావుడని కొనియాడారు. ప్రపంచ స్థాయికి ఎదిగిన అటువంటి మహానుభావుడి విషయాలను, మధురస్మృతులను ఆయన కుటుంబసభ్యులతో పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అన్నివర్గాల ప్రజలు, రామచంద్రారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి చర్చించి ఏకగ్రీవంగా భూధాన్ రామచంద్రారెడ్డి సేవా సమితి సంఘాన్ని స్థాపించారు. ఈ సమితి యొక్క



కార్యవర్గాన్ని త్వరలోనే ప్రకటించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో పెద్దల చక్రపాణి, దొడ్డెమోని చంద్రం, పోతగళ్ళ ధానయ్య, కరగళ్ళ కుమార్, కొమ్ము లక్ష్మణ్, వంగూరి రాజు, గుణిగంటి మల్లేష్, కుక్క కుమార్, నల్ల లక్ష్మణ్, కొయ్యడ నర్సింహ్మ, కొట్టం కరుణాకర్‌రెడ్డి, ఎం.డి.అలి, సాధిక్, వంగూరి రామచంద్రం, వంగూరి సైదులు, ముప్పటి శ్రీనివాస్, ఇ.మల్లయ్య, చేరాల ప్రకాష్, వంగూరి వెంటయ్య, మోడె రాజు, వెదిర వినయ్‌చంద్రారెడ్డి, వెదిక ప్రమోద్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, సొల్లు రాంబాబు, గుర్రు బాలయ్య, సొల్లు రాములమ్మ, తాళ్ళపల్లి లక్ష్మమ్మ, కుక్క మారయ్య, పెద్దల నర్సింహ్మా, కుక్క రమేష్, పెద్దల సుధాకర్, పోతుగళ్ళ భిక్షపతిలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

*బోనకల్, మార్చి 5, ప్రభాతవార్త :*

ఆళ్ళపాడు గ్రామం మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని సర్పంచ్ మర్రి తిరుపతిరావు పొలాల వద్దనే రైతులతో దీక్షకు దిగి ఎన్ఎస్‌పిడీఈ



రామబ్రహ్మంను సంప్రదించగా డీఈ రామబ్రహ్మం ఆళ్ళపాడు గ్రామానికి వచ్చి సాగర్ కాల్వలు చూసి నీళ్ళు అవసరమా...? అని గుర్తించి తప్పని సరిగా మీకు నీళ్ళు ఇచ్చే మార్గం చేస్తానని శనివారం హామీ ఇచ్చారు. లేని పక్షంలో రేపట్టినుండి ఎన్ఎస్పీ ఆఫీస్ బోనకల్లు కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు రైతులతో కలిసి చేస్తానని సర్పంచ్ మర్రి రైతులు తెలిపారు. వారబంధి ప్రకారం నీళ్ళు రావాల్సి ఉండగా 4రోజులు పూర్తి అయినప్పటికి నీళ్ళు రాకపోగా ఇంకా 3రోజులు మాత్రమే టైమ్ ఉన్నందున రైతులు ఆందోళన చెందుతూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ సాగర నీటిని అందించి మమ్మల్ని కాపాడాలని ఎన్ఎస్పీడీఈడీ రైతులు కోరారు.

## సుమన్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం

*గుండాల ప్రభాతవార్త:*

సిపి.రామన్ అకాడమీ (సేవా సంస్కృత సంస్థ ఆధ్వర్యంలో) రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం 27వ ఉగాది పురస్కార మహోత్సవ సువర్ణ కంకణ అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన అర్చకుడు పురోహితుడు, శిల్ప కళాకారుడు సరబోజు వెంకటేశ్వర చార్యులకు సువర్ణ కంకణ బహుమతిని సినీ నటులు తల్వారన సుమన్, హీరో సాయి కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సివి.రామన్ అకాడమీ చైర్మన్ విజయ్‌కుమార్,



అకాడమీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మోత్కూరు, ప్రభాతవార్త :*

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గుజులాపురం ప్రాథమిక పాఠశాలలో 1998 -1999 సంవత్సరంలో 7వ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థిని, విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఆనాటి పాత మిత్రులందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఈ రోజు జీవితంలో అనుభవిస్తున్న సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.




## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో టీ ఏర్పాటు

కొత్తగూడెం టౌన్, మార్చి 5 - ప్రభాతవార్త:



జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఆదివారం టీ ఏర్పాటు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ పాల్గొని నిరుద్యోగ యువతకు టీ అందించారు. జీఎస్ఆర్ ట్రస్టు సేవలను కొనియాడారు. హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు సహకారంతో ఉదయం, సాయంత్రం వేళలో టీ పంపిణీ, మధ్యాహ్నం ఉచిత భోజన వసతి అందిస్తున్నారని అన్నారు. ట్రస్టు సేవలు ఉచిత అపరిమితమైవని, వారాంతపు గ్రాండ్ టెస్టు నిర్వహణ కూడా అభినందనీయమని అన్నారు. ట్రస్టు కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, లైబ్రేరియన్ జీఎం మృదుల, ఎం.శివ తదితరులు పాల్గొన్నారు.

## సతీష్‌కు విశిష్ట సేవా నంది పురస్కారం

కొత్తగూడెం టౌన్, మార్చి 5 - ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ మహిళా వాకర్స్ క్లబ్, వాసవీ క్లబ్ సూపర్ స్టార్ విద్యాధర పురం సంయుక్తంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులకు విశిష్ట సేవా నంది -2023 పురస్కారాన్ని ఆదివారం నాడు విజయవాడనగరంలో అందించారు. సిటీ మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, వాకర్స్ క్లబ్ సభ్యులు రామలింగం రాజు, రవికృష్ణరావు, ప్రసాద్, పొనుగంటి లలితా రాణి, అనురాధ, లలిత, వాసవీ క్లబ్ సభ్యులు శారద ప్రకాష్‌లు అందించారు. 2014లో టీపీపీఎస్ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి దివ్యాంగులు అంటే ఒక తెగ కాదని, వారిని కూడా సమాజ అభ్యున్నతిలో భాగస్వామ్యం చేస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి మార్గాలను చూపిస్తున్నారని కొనియాడారు. సతీష్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ సత్కారమని నిర్వాహకులు కొనియాడారు. మారుమూల ప్రాంతాల్లో తన సేవలను గుర్తించి ఈ పురస్కారం అందించడం చాలా సంతోషంగా ఉందని సతీష్ అన్నారు.

## మైనార్టీ కమిషన్ చైర్మన్ నియామకం పట్ల హర్షం

కొత్తగూడెం మున్సిపాలిటీ, మార్చి 5 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా తారీఖ్ అన్సారిను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా హర్షం వ్యక్తం చేశారు. గత రెండేళ్లగా చైర్మన్ నియామకం లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మైనార్టీలు సమస్యలు పెండింగ్‌లో ఉన్నందున కేసీఆర్ వెంటనే నూతన చైర్మన్ నియామకాన్ని చేపట్టడం సంతోషకరమని అన్నారు. అంతేకాకుండా ఈ నియామకంతో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొని ఉన్న పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పేరుతో 'డ్రా'మాలు ఆపండి

- నిర్మాణం కాని ఇళ్ల కేటాయింపులు
- అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకుల చేతివాటం
- ఏసీబీతో విచారణ చేయాలి : యెర్రా కామేష్



కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని పాత కొత్తగూడెంలో అసలు ఇంటి నిర్మాణం చేపట్టకుండా డబుల్‌బెడ్‌రూం లో కేటాయింపుల పేరుతో భారీ కుంభకోణాలు అధికార పార్టీ తెరలేపిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పాత కొత్తగూడెంలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. గత ఎనిమిది



సంవత్సరాల క్రితం పాత కొత్తగూడెంలో ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం పథకం కింద ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నట్లు ప్రకటించి 800లకు పై చిలుకు ఇంటి నిర్మాణ పనులకు ప్రకటించి ప్రారంభోత్సనవం చేశారని, ఈ రోజుకీ ఇంటి నిర్మాణాలు అసలు పూర్తే కాలేదని ఆరోపించారు. అసలు ఇంటి నిర్మాణమే పూర్తికాని వాటిని వార్డుల వారీగా డ్రా పద్దతిలో ఎలా ప్రకటిస్తారని, ఎమ్మెల్యే వనమా కేవలం ఓట్లు దండుకునేందుకు ఒక నాటకం ఆడారని విమర్శించారు. ప్రభుత్వ ప్రతిపాదిత డబుల్ బెడ్‌రూం ఇళ్లను తాను స్వయంగా పరిశీలించానని, ఒక ఇంటి నిర్మాణం కూడా పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రతిపాదిత స్థలంలో కేవలం పిల్లర్లు మాత్రమే దర్శనమిస్తున్నాయని, కనీసం స్లాబులు కూడా వేయలేదన్నారు. ఇలా అరకొర నిర్మాణాలు చేపట్టిన వాటికి డ్రా పేరుతో అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు వసూళ్ల పర్వం చేపట్టారన్నారు. ఇదిలా ఉంటే ఎంతో పారదర్శకంగా డ్రా తీసినట్లు చెప్పుకున్నప్పటికీ లబ్ధిదారుల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు, వారి బందువుల పేర్లు అధికంగా ఉన్నాయని అన్నారు. డ్రా తీసే ముందు రోజే పెద్దఎత్తున అవినీతి జరిగిందని, ఒక్కొక్క లబ్ధిదారుల నుంచి 30 వేల నుంచి లక్ష రూపాయల వరకు డిమాండ్ చేశారని ఆరోపించారు. ఒక అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధి భర్త డ్రాలో ఇల్లు వచ్చిన లబ్దిదారున్ని లక్ష రూపాయలు డిమాండ్ చేసిన మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం స్పందించకపోవడం తనను విస్మయానికి గురిచేసిందన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పేరుతో జరిగిన, జరుగుతున్న తతంగంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అవినీతిలో సూత్రధారులు, పాత్రధారులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శనిగరపు నిరంజన్ కుమార్, తాటిపాముల హరికృష్ణ, వంగా రవిశంకర్, సందేల పవన్‌లు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సీపీఐ అండగా ఉంటుంది

కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త:



సమగ్ర శాసనచట్టం కోసం రవాణా రంగంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులు ఉద్యమ బాట పట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆటో అడ్డాలో జరిగిన ఆటో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఆటో, ఇతర ప్రైవేట్ వాహనాలు నడుపుకునే కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని, అరకొర ఆదాయంతో కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. స్వయం ఉపాధితో బతుకు సాగిస్తున్న ఆటో కార్మికులను పాలకులు పన్నులు ఫైన్ల రూపంలో దోచుకుంటూ వారికి జీవనం లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఆటో కార్మికులకు పోలీస్ ఈ చలాన్లు భారంగా మారాయని అన్నారు., ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించాలని, బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, కంచర్ల జమలయ్య, వై.శ్రీనివాస్‌రెడినడ, బత్తుల సత్యనారాయణ, కృష్ణ, అబ్బులు, గోవర్ధన్, పాషా, బదుగు భాస్కర్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

సుజాతనగర్, మార్చి 5 - ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలం పాత అంజనాపురం నుంచి ధన్నాద్ సునీల్ ఆధ్వర్యంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ సమక్షంలో 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎడవల్లికి ఘన స్వాగతం పలికి సమ్మక్క సారలమ్మ తల్లికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు పూల మాలలతో సత్కరించి భారీ ఊరేగింపుతో సభ ప్రసంగానికి తీసుకొని వెళ్లారు. నూతనంగా ఏర్పాటు చేసిన జెండా దిమ్మెలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజలకష్టాలన్నీ తీరుతాయని అన్నారు. పార్టీలో చేరిన బదావత్ రాంబాబు, వంశీ, సాయి, గొగ్గెల రవి కుమార్, కార్తీక్, శ్రీనివాస్, కుంజ వీరన్న, కలేష్, అశోక్, రాధాకృష్ణ, శివకుమార్, పూనెం రాములు, వంశీ, బత్తుల నగేష్, మూర్తి, సత్యనారాయణ, వెంకట కృష్ణ, జబ్బా నవీన్, బద్దెం రాధాకృష్ణ, సాయి, కుంజా సీతారాములు, శ్రీను, చిరంజీవి తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, సకినాల వెంకటేశ్వర్‌రావు, కొప్పుల రమేష్, పైడిపల్లి మనోహర్, సుబ్బరెడ్డి, అక్బర్, ఫైజుదీనదన్, భూక్యా శ్రీనివాస్, మొద్దు శ్రీను, కుషాల్, మాన్‌సింగ్‌లు పాల్గొన్నారు.

# పాత పాల్వంచలో ఘనంగా వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

**- 5 వేల మందికి అన్నదానం**

పాల్వంచ, మార్చి 5 - ప్రభాతవార్త:



పాత పాల్వంచలో ప్రసిద్ది చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న శ్రీ అలివేరు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పుష్కర బ్రహ్మోత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం 5వ రోజు సందర్భంగా వెంకటేశ్వర స్వామివారికి తిరుకల్యాణ మహోత్స వం జరిపారు. ఆలయ పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారా చార్యులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆయన సతీమణి పద్మావతి దంపతులు కల్యాణ వేదిక మీద ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 5 వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఎన్ఎంఈడీసీ జీఎం బాబ్జి, మాజీ కౌన్సిలరన కొత్వాల సత్యనారాయణ, కిలారి సుజాత, మంతపురి రాజుగౌడ్, ఎస్వీఆర్‌కే ఆచార్యులు, కాసుల వెంకట్, వేల్పుల దామోదర్, ముత్యాల కోటేశ్వరరావు, రామశేషం రాజు, బొందిల రాంబాబు, రామగిరి రవి, కంచర్ల రామారావులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా ఫన్‌ఫెస్ట్ సందడి

లక్ష్మీదేవిపల్లి, మార్చి 5 - ప్రభాతవార్త:




మండలంలోని త్రివేణి పాఠశాలలో పండుగ సందడి నెలకొంది. ఫన్‌ఫెస్ట్, ఫేర్వెల్ సందర్భంగా విద్యార్థులు విభిన్నమైన డాన్సులు, వస్త్రధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. రాబోయే పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శుభాశీస్సులు అందిస్తూ ఈ వేడుక జరిగింది. కొత్తగూడెం ఓఎస్డీ టి.సాయిమనోహర్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థి దశ ఉన్నంతంగా తీరినచదిద్దుతుందని, ఎదుగుతున్న వయస్సులో ఎన్నో సమస్యలు, సవాళ్లు ఎదురవుతాయని, వాటిని అధిగమించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం తరపున ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ అండ్ ప్రోగ్రాం ఆఫీసర్ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ నుంచి భానుచందర్, కూచిపూడి ఎంఏ శ్రీనిజ, పూర్వ విద్యార్థులు, కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్‌లు పాల్గొన్నారు.




## ముక్తేశ్వరరావు దాడికి హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

**-మానవహక్కుల వేదిక డిమాండ్**

ములకలపల్లి, మార్చి 5 ప్రభాతవార్త :

ఇటీవల ఆదివాసీ నాయకుడు ఊకే ముక్తేశ్వరరావుపై జరిగిన దాడిలో పోలీసులు ఇప్పటివరకు దుండగులపై హత్యాయత్నం కేసునమోదు చేయకపోవడంపై మానవహక్కుల వేదిక విస్మయం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆదివారం మానవహక్కుల వేదిక బృందం సీతానగరంలో పర్యటించి సోయంగంగులు గూడెంలో ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను పరిశీలించి దాడికి గల కారణాలను రాబట్టింది. 241 సర్వేలో శంకరగిరి గుట్టకు కింద 40 ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలంలో గత కొంతకాలంగా ఆదివాసీ కుటుంబాలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నాయని, ఆ కుటుంబంపై ఒక నాన్‌ట్రైబ్ ప్రేరేపిత దుండగుల బృందం మార్చి 2న రాత్రి దాడిచేసిందన్నారు. జనవరి 3న సాయంత్రం 6 గంటల సమయంలో ఊకే ముక్తేశ్వరరావు ములకలపల్లి పోలీస్‌స్టేషన్‌కు ఇదే విషయమై ఫిర్యాదు చేసేందుకు వెళుతుండగా ముర్రేడు వాగు బ్రిడ్జి మీద కొందరు అటకాయించి దాడిచేసి దుడ్డు కర్రలతో విపరీతంగా కొట్టడమే కాకుండా చంపే ఉద్దేశ్యంతో బ్రిడ్జిపై నుంచి 40 అడుగుల కిందికి వాగులోకి అతన్ని విసిరేసి వెళ్లిపోవడాన్ని గుర్తించారు. అనంతరం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముక్తేశ్వరరావును కలిసి ఘటన పూర్వపరాలు తెలుసుకున్నారు. ఈ వివాదానికి మూలం ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలు పకడ్బంధీగా అమలుచేయకపోవడమేనని అన్నారు. దీనిమూలంగా ఆదివాసీ ప్రజలకు ఉండటానికి నివాస భూమి, జీవనాధారానికి వ్యవసాయ భూమి దొరకడంలేదన్నారు. ముక్తేశ్వరరావుపై దాడితో పాటు చంపడానికి ప్రయత్నించిన వారిపై తక్షణమే హత్యాయత్నం కేసు(ఐపీసీ 307) నమోదు చేయాలని, గుడిసెలు వేసుకున్న 700 కుటుంబాలకు ప్రభుత్వం ఇదే ప్రాంతంలో నివాసం కల్పించాలని డిమాండ్ చేశారు. నిజనిర్ధారణ బృందంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య, ఉపాధ్యక్షుడు బాధావత్ రాజు, ఖమ్మం జిల్లా కన్వీనర్ డి.ఆదినారాయణ, ఖమ్మం జిల్లా కో కన్వీనర్ బి.రమేష్‌లు పాల్గొన్నారు.

# టూరిస్టు నాయకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆర్థిక చేయూతనివ్వాలి**

**- పేదోడికి అండ కమ్యూనిస్టులు**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

పాల్వంచ రూరల్, మార్చి 5 - ప్రభాతవార్త:




ఎన్నికలు సమయంలో డబ్బు సంచులతో కొత్తగూడెం నియోజకవర్గానికి వచ్చే టూరిస్టు నాయకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ పాండురంగాపురంలో ఆదివారం జరిగిన ఉమ్మడి పాండురంగాపురం, సూరారం పంచాయతీల ఏడు బూత్‌ల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుల హామీలు అమలుకు నోచుకోకపోగా రైతాంగ వ్యతిరేక చట్టాలను రూపొందిస్తూ రైతును దివాళా తీస్తున్నారని విమర్శించారు. స్వామినాథన్ సిఫార్సులను పరిగణలోకి తీసుకొని రైతాంగానికి చేయూతనందించాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంధన ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు సతమతమవుతంటే ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని, ఇటీవల గ్యాస్‌ధరలను పెంచిన కేంద్రం పేదోడి నడ్డి విరుస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పేదోడికి రావడం లేదని, లక్షల్లో పేదలు ఉంటే వేలల్లో నిర్మాణాలు ఎందుకు చేపడుతున్నారని, సొంతిల్లు ఉండాలని పేదోడికి ఆశపెట్టి ఇప్పుడు నిరాశ చేయడం సరికాదన్నారు. సొంత స్థలం ఉన్న వారికి రూ.6 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గుండాల నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, అడుసుమల్లి సాయిబాబు, ఉప్పుశెట్టి రాహుల్, గుండెపురి రాజు, ఇరుకుల పాటి నారాయణ, సర్పంచ్ భూక్యా రమేష్, కోటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## కోలాటం కళాకారిణికి సన్మానం

పాల్వంచ, మార్చి 5 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని శ్రీలక్ష్మీ కోలాటబృందం ఆధ్వర్యంలో పాల్వంచ, పాత పాల్వంచకు చెందిన శ్రీరంగనాథ, విఘ్నేశ్వర కోలాటం బృందాలకు చెందిన కళాకారిణిలు పాత పాల్వంచలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో కోలాటం ప్రదర్శన చేశారు. ఆదివారం బ్రహ్మోత్స వాలు సందర్భంగా డాక్టర్ బిరుదాంకితరాలు బేరా శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో జరిపిన ఈ ప్రదర్శనలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు కోలాటం కళాకారిణులు, భక్తులు ఆమెను ఘనంగా సన్మానించుకున్నారు.

## ఎర్రజెండాను ఆదరిస్తేనే పేదవర్గాల మనుగడ

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

చుంచుపల్లి, మార్చి 5 - ప్రభాతవార్త:



ప్రజలకు భరోసా కల్పించే కేంద్రాలు కమ్యూనిస్టు కార్యాలయాలని, ఎర్రజెండాను ఆదరిస్తేనే పేదల మనుగడ ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బాబూక్యాంప్ ప్రధాన రహదారి పక్కన రజబ్ అలీభవన్ నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీకి, కమ్యూనిస్టు ఉద్యమాలకు వందేళ్లకు పైగా చరిత్ర ఉందని, ఎందరో త్యాగధనుల నిర్మించిన కమ్యూనిస్టు పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటితరం నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే సాబీర్‌పాషా, బందెల నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, దుర్గారాశి వెంకన్న, వై.శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణ, జమలయ్య, బానోత్ గోవిందు, బాదావత్ సుగుణ, మాధవరావు, భాగం మహేశ్వరరావు, భాగం మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**- డ్రైవర్‌కు స్వల్ప గాయాలు**

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

చుంచుపల్లి, మార్చి 5 - ప్రభాతవార్త:

మండలంలోని నందాతండా పంచాయతీ హౌసింగ్‌బోర్డు వద్ద ఖమ్మం కొత్తగూడెం రహదారిపై కారు అదుపుతప్పి డివైడర్ మధ్యలో ఉన్న సెంట్రల్ లైటింగ్ పోల్‌కు ఢీ కొట్టిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... హౌసింగ్ బోర్డునుంచి కొత్తగూడెం వస్తున్న టీఎస్ 28 డీ 5747 నంబర్ గల కారు ముందు టైర్లు పేలడంతో అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న సెంట్రల్ లైటింగ్ పోల్‌కు ఢీకొని మూడు పల్టీలు కొట్టిందని, కారు నుజ్జునుజ్జు కాగా, కారు డ్రైవర్ అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో బయటపడ్డారన్నారు. సెంట్రల్ లైటింగ్ పోల్ పిల్లర్ సహా పడిపోగా సమయానికి రోడ్డుపై వాహనాలు ఏమీ రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ డ్రైవర్‌కు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రోడ్డును క్లియర్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## క్రీడాకారిణి హారికను అభినందించిన ప్రముఖులు

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రాజుపేట గ్రామానికి చెందిన మామిడి హారిక ఆల్ ఇండియా సి లంబం(కర్రసాము) పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయిలో తృతీయ స్థానం సాధించారు. ఇటీవల డిగ్రీ పూర్తి చేసిన హారిక విజయవాడలోని ఓ ప్రైవేట్ అకాడమీలో గ్రూపు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. మరోవైపు కర్రసాములో శిక్షణ తీసుకుని ఏపీలో రాష్ట్రస్థాయి పోటీలలో విజయవాడలో పాల్గొని ంగారు పథకాన్ని సాధించారు. ప్రస్తుతం తమిళనాడులోని 24 నుంచి 27 వరకు నిర్వహించిన స్టిక్ ఫైట్, ఛాంపియన్షిప్ పోటీల్లో సీనియర్ పోటీలలో 80 కేజీల విభాగంలో కాంస్య పథకాన్ని సాధించారు. ఈ గెలుపొందిన మామిడి హారికను ఎటపాక మండలం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంటరామిరెడ్డి, ప్రముఖ న్యాయవాది పరిసిరి శ్రీనివాస్‌లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ క్రీడల ద్వారా మానసకి ఉల్లాసాన్ని పెంపొందించుకోవడమే కాకుండా శారీరక దృఢత్వాన్ని కూడా పెంపొందించుకుంటూ జాబుకు సంబంధించిన ప్రతి సర్టిఫికెట్‌తో పాటు ఈ స్పోర్ట్స్‌కు సంంధించిన సర్టిఫికెట్స్‌ను కలిపి జత చేసినట్లయితే ఈ స్పోర్ట్స్ కోటాలో ఇతరుల కంటే ముందే ప్రిఫరెన్స్ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ రోజుల్లో మహిళాలు ఇంట్లో నుంచి బయటకి ఒంటరిగా వెళ్లాలంటే భయపడే ఈ రోజుల్లోఒక మంచి క్రీడా నేర్చుకుని దానిలో ప్రావీణ్యం పొంది దానిలో జాతీయ స్థాయి పథకాన్ని సాధించడంలో మామిడి హారికను అభినందించడంతోపాఉట, దీనికి ఎల్లవేళలా కృసినందించినటువంటి హారిక తలిదండ్రుల పాత్ర ఎంతో ఉందని ఈ సందర్భంగా ఎంపీటీసీ తెలియజేశారు. అలాగే ఈసారి జరగబోయే ఇంటర్నేషనల్ పోటీలలో కూడా మన జిల్లాకు, రాష్ట్రానికి, జాతీయ స్థాయిలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయండి

భద్రాచలం ప్రభాతవార్త:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తు్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిసిస్తూ ఏప్రిల్ 5వ తేదీన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, మార్చి 5 నుండి 30 వరకు అన్ని గ్రామాల్లో, కాలనీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మచారి, రైతు సంగం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణలు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల పట్టణ స్థాయి సదస్సులో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌గా తీసుకువచ్చి నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పి వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని దివాలా తీయించేందుకు మోడీ




ప్రభుత్వం పూనుకుందని దేశ వ్యాప్తంగా రైతులు సుదీర్ఘా పోరాటం నిర్వహించి రైతాంగ వ్యతిరేక చట్టాలను నిలువురించారని అన్నారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపటాయని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం విస్తృతంగా గ్రామ గ్రామాన, వాడవాడల ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్వులు యు.జ్యోతి, డి.సీతాలక్ష్మి, సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి, జి.జ్యోతి, సిఐటియు నాయకులు ఎన్.నాగరాజు, లక్ష్మణ్, గిరిజన సంఘం నాయకులు సున్నం గంగ, డివైఎఫ్ఐ నాయకులు ప్రేమ్‌కుమార్, సతీష్‌కుమార్, కెవిపిఎస్ నాయకులు కోరాడ శ్రీనివాస్, కృష్ణార్జునరావు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు గౌతమి, డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విధానాలపై ఇంటింటి ప్రచార క్యాంపెయిన్

-ఏప్రిల్ 5న ఛలో పార్లమెంట్

సిఐటియు జిల్లా అధ్యక్షుడు

కే.బ్రహ్మచారి

చర్ల ప్రభాతవార్త:

కేంద్ర ఇజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఇంటింటి ప్రచార కార్యక్రమాఇన్న నిర్వహిస్తున్నట్లు సిఐటియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మచారి తెలిపారు. సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఐద్వా కెవిపిఎస్ సంఘాల ముఖ్య నాయకుల ఉమ్మడి సమావేశం బివిఎస్.రామయ్య భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కే.బ్రహ్మచారి పాల్గొని మాట్లాడుతూ.. మార్చి 8వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రచార క్యాంపెన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయిలో ఇంటింటికి కరపత్రం, గ్రామ కూడలి, సభలు, జనరల్ బాడీ మీటింగులు, పాదయాత్రలు తదితర రూపాలలో ప్రచారం నిర్వహిస్తామని తెలపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకి కారు చౌకగా అమ్మేస్తుంది విమర్శించారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలం చెందిందని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5వ తేదీన ఛలో పార్లమెంటు కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజల మద్దతిచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, ఎం.విజయశీల, కెవిపిఎస్ మండల కార్యదర్శి మచ్చ రామారావు, ఐద్వా మండల కార్యదర్శి పి.సమ్మక్క, సిఐటియు మండల కమిటీ సభ్యులు పి.బాలాజీ, పాల్గొన్నారు.

## ఎస్ఐ టివిఆర్ సూరిని సన్మానించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

-ముఖ్యఅతిథిగా హాజరైన

డీఎస్పీ రాఘవేంద్రరావు

పినపాక, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఇ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో రెండున్నర సంవత్సరాలు సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి ప్రస్తుతం బదిలీపై చర్ల సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టివిఆర్ సూరిని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. బయ్యారం ఎక్స్ రోడ్‌లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు హాజరయ్యారు. ఎస్ఐ సూరితోపాటు స్థాఇక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన కానిస్టేబుల్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం డీఎస్పీ రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. ఇ బయ్యారం ఎస్ఐగా టి.వి.ఆర్ సూరి బాధ్యతలు చేపట్టి విధి నిర్వహణలో బాధ్యతగా ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా తనదైన శైలిలో మండల ప్రజలకు సేవలు అందించి వారి మన్ననలు పొందాలని ప్రసంగించారు. ప్రజల మధ్య ఉంటూ వారితో స్నేహపూర్వకమైన వాతావరణాన్ని ఏర్పరచుకుని ఫ్రెండ్లి పోలీసింగ్



విధానాన్ని కొనసాగించారని ఆయన అన్నారు. విధి నిర్వహణలో పాటు సేవా కార్యక్రమాల సైతం నిర్వహించాలని ఉన్నతాదికారుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. కోరనా కష్టకాలంలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి కరోనా మహమ్మారి బారిన పడకుండా సేవలు అందించారని అన్నారు. ఏడుళ్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ.. సబ్ ఇన్స్పెక్టర్‌గా ప్రజలతో స్నేహపూర్వకమైన వాతావరణంలో సేవలందించారని అన్నారు. ఆయన విధులు పట్ల బాధ్యతాయుతంగా చేసిన సేవలు గుర్తించిన ఉన్నత అధికారలు టీవీఆర్ సూరి చర్ల బదిలీ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు మాట్లాడుతూ.. టీవీఆర్ సూరి సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రజల మధ్య స్నేహపూర్వమైన వాతావరణంలో ్రతి ఒక్కరికి దగ్గరయ్యారని ఫ్రెండ్లి పోలీసింగ్‌కి నిలువెత్తు నిదర్శనం సబ్ ఇన్స్పెక్టర్ సూరిని అభినిందించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ శ్రీనివాసరావు, అశ్వాపురం ఎస్ఐలు జితేందర్, సురేష్, మణుగూరు ఎస్ఐ రాజకుమార్, స్థానిక ఎంపీపీ గుమ్మడి గాంధీ, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పగడాల సతీష్‌రెడ్డి, పోలిశెట్టి సత్తిబాబు, బిజెపి మండల అధ్యక్షుడు శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాదం, సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న, సిపిఐ మండల కార్యదర్శి, ఆత్మ కమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు రవిశంకర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లేటి భవాని శంకర్, మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, ఎగ్గాడి శ్రీరామ్, స్థానిక ఇ బయ్యారం పోలీస్ సిబ్బంది దిలీప్‌కుమార్, సీనియర్ పాత్రికేయులు రమణ, నాగేందర్, పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట గంగాధర్, ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, గంగాధర్‌రెడ్డి, బొగ్గం రమేష్, బొల్లే నరేష్, సోలం వినయ్, గుమాస్ శంకర్, సంతోష్, కోటి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని దుమ్ముగూడెం మండలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలోని మహిళలతో కలిసి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రూ.450లుగా ఉన్న గ్యాస్ సిలిండర్ ధర మోదీ ప్రభుత్వం వచ్చాక ఏడు సార్లు పెంచి రూ.1,200లకు పెంచి సామాన్య మానవుడిపై మోయలేని భారాన్ని పెట్టిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయని ఆయన ప్రజలకు తెలిపారు. వచ్చే ఎన్నికలలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించారు.

## చర్చిలకు వెళ్ళే వాళ్ళకు ఎస్సీ సర్టిఫికేట్ ఇవ్వడం అన్యాయం

**-జెట్టి వెంకటరాజు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



చర్చికి వెళ్ళే క్రిష్టియన్‌లకు రెవెన్యూ అధికారులు ఎస్సీ సర్టిఫికేట్‌ను మంజూరు చేయడం అన్యాయమని ఇటువంటి సంఘటనల పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని చర్చికి వెళ్ళే వారికి మంజూరు చేసిన ఎస్సీ సర్టిఫికేట్‌లు రద్దు చేయాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో ఆదివారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కే.దుమ్ముగూడెం గ్రామంలో చర్చికి వెళ్ళే వాళ్ళకు దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులు ఎస్సీ సర్టిఫికేట్‌లు మంజూరు చేశారని, వారు ఇచ్చిన సర్టిఫికేట్‌లను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాఘవ, రాజు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## రవన్న వర్ధంతి సభ విజయవంతం చేయండి

**-సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీపీఐ(ఎం.ఎల్) కేంద్ర నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి రవన్న (సుభాష్‌చంద్రబోస్) వర్ధంతి సభ విజయవంతం చేయాలని దుమ్ముగూడెం మండల సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద కార్యదర్శి సాయన్న పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో రవన్న వర్ధంతి సభ గోడపత్రికలను ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ .. రవన్న విద్యార్థి దశ నుండి పీడిత ప్రజల కోసం ఉద్యమాలు చేపట్టాడని, అణగారిన వర్గాల కోసం నిద్రలేని రాత్రుళ్ళు ఎన్నో గడిపాడని ఆయన గుర్తుచేశారు. హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈ నెల 10వ తేదీన జరిగే వర్ధంతి సభకు కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నూప అర్జున్, కే.చిన్నయ్య, రమేష్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.




## వీహెచ్‌పీ కార్యకర్తలకు శిక్షణా శిబిరం

కొత్తగూడెం టౌన్, మార్చి 5 - ప్రభాతవార్త:



కొత్తగూడెం నగరంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో వీహెచ్‌పీ కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ శిబిరాన్ని వర్గను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అద్యక్షుడు సురేందర్‌రెడ్డి జ్యోతిప్రజ్వలన చేయగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్వర్‌రావు పూలమాల సమర్పణ చేశారు. రాష్ట్ర అర్చక పురోహిత్ ప్రముఖ్ కొబ్బరికాయ కొట్టి వర్గను ప్రారంభించారు. వీహెచ్‌పీ ఆవిర్భావం, సమాజంలో వీహెచ్‌పీ లక్ష్యం, కార్యకర్తల గుణగణాలు, సమాజంలో వీహెచ్‌పీ విస్తరణ, ఆదర్శ హిందూ గృహం తదితర అంశాలపై కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో గడిదేశి వెంకటేశ్వర్లు, రాముల ఒనియా, రేగడి విజయలక్ష్మీ, చిలుకూరి నాగేశ్వరరావు, అవులూరి శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గంగాధరి సీత తదితరులు పాల్గొన్నారు.

## రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో ప్రజ్ఞా పోటీలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఐటీసీ అనుబంధ సంస్థ రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో 17వ ఇంటర్, స్కూల్ పోటీలను ఆదివారం ఐటీసీ ఆవరణలోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన వ్యక్తత్వ, చదరంగం, స్పెల్ బి, సుడోకు, యునిక్ టాలెంట్, పెయిటింగ్, డ్యాన్స్ తదితర పోటీలను నిర్వహించగా 800 మంది విద్యార్థులు దాదాపుగా 20 పాఠశాలలనుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ యూనిట్ హెడ్ సిదార్థ్ మొహంతి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇటువంటి పోటీలలో పాల్గొని తమలోని ఆత్మ విశ్వాసాన్ని మెరుగుపరుచుకోవాలని రోటరాక్ట్ తరపున ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉంది. అని పేర్కొన్నారు. తదుపరి రోటరి ప్రెసిడెంట్ టి.సూర్యభాస్కరరావు మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీయడానికి ఇటువంటి పోటీ పరీక్షలు ఎంతో ఉపయోగడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రోటరి కార్యదర్శి డాక్టర్ విజయ్ కుమార్, రాజశేఖర్, జె.కె.దాస్, శ్యామ్ కిరణ్, షైలెందర్ సింగ్, సత్యనారాయణ, మరదన శ్రీనివాస్, సాయిరామ్, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## అన్నిరంగాల్లో ఎదగాలి

**- పురగిరి క్షత్రియ పెరక సంఘం సమావేశంలో ప్రభుత్వవిప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 5 :



అన్నిరంగాల్లో పెరక కులస్తులు ఎదగాలని, వారి సంక్షేమా నికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్‌హాలు నందు ఏర్పాటుచేసిన పురగిరి క్షత్రియ పెరక సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్నివర్గాల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పెరక సంఘం అభివృద్ధికి తన సహాయసహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు. అనంతరం పెరక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వవిప్ రేగాను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పెరక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఇప్పటికైనా ఉద్యమకారులను ఆదుకోండి

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 5, ప్రభాతవార్త :



నేడు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో బాగంగా మధిర నియోజవర్గ మాజీ ఇన్‌చార్జీ బొమ్మెర రామ్మూర్తి మాట్లాడుతూ.... ఈ నెల 10న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మలిదశ తెలంగాన ఉద్యమంలో పాల్గొన్న మహిళ ఉద్యమకారులకు ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు సన్మానం నిర్వహించడం జరుగుతున్నది. అదే విధంగా భవిష్యత్తులో తెలంగాణ ఉద్యమంలో పనిచేసినటువంటి ఉద్యమకారులందరికి న్యాయం జరిగేలా ఖమ్మం జిల్లా ఉద్యమకారుల హక్కుల సాదనకోసం కార్యాచరణ సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఉద్యమకారుల హక్కులపై మరో ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు. ఉద్యమకాలంలో ఆగమైన ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు. సీనియర్ నాయకులు డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, మంచికంటి నరేష్, మందడపు శంకర్‌రావు, లింగనబోయిన సతీష్, అబ్బాస్, గొట్టేపర్తి శ్రీనివాస్, పోతురాజు రమాదేవి, కుమారి,గ్లోరి, కొండు రజనికాంత్, వీరబాబు, రాజేష్, ఆసిఫన, నాగుల్‌మీరా, కోటేష్‌యాదవ్, అశోక్‌సింగ్, వసీమ్‌ఖాన్, శివాజీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి సైక్లింగ్ పోటీలు

చంద్రుగొండ, మార్చి 5 - ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జేవీఎల్ శిరీష ఆదేశాల మేరకు డాక్టర్ కనకం తనుజ ఆదేశాను సారం ఆదివారం ఆయుష్మాన్‌భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ తుంగారం గ్రామంలో సిబ్బందికి సైక్లింగ్ నిర్వహించారు. శారీరక, మానసిక ఉల్లాసాన్ని, పర్యావరణాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ మహ్మద్ యాస్మిన్, ఆశాలు అరుణ, కే.అరుణ, శిరోమణి, సరోజిని, వెంకటలక్ష్మీ, సీతమ్మ, లక్ష్మీలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామంలో లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీపీ రేసులక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి సోమవారం అందించారు. దుమ్ముగూడెం గ్రామంలోని అనారోగ్యానికి చికిత్స పొందిన కొత్తూరి శాంతదేవీ అనే లబ్ధిదారుడికి ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు సిఫార్సు మేరకు జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో రూ.60వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయ్యాయని, అట్టి చెక్కును లబ్ధిదారుడికి అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, ఎంపీటీసీ సోడి తిరుపతిరావు, ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ, అడ్వకేట్ కొత్త మల్లేష్, కొత్తూరి సీతారామారావు, కెల్లా శేఖర్, మొత్కూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.




# కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతాం

**-రాష్ట్ర అధ్యక్షులు రాసూరి శంకర్**

మణుగూరు రూరల్,మార్చి 05 ప్రభాతవార్త:

కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాసూరి శంకర్ అన్నారు. ఆదివారం కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం మణుగూరు ఏరియా ఉపాధ్యక్షులు వరదల సమ్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు రాసూరి శంకర్ హజరై మాట్లాడారు.. తొలుత ఏప్రిల్ 14వ తేది జరగనున్న ప్రథమ మహసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికులు లేకుంటే సింగరేణికి లాభాలేవన్నారు. మన ఐక్యత చాటి




చెప్పాలని, హైపవర్ వేతనాలు సాదించు కొందామని పిలుపు నిచ్చారు. మహసభకు అధిక సంఖ్యంలో కాంట్రాక్ట్ కార్మికులు హజరు కావాలన్నారు. రాష్ట్రప్రధాన కార్యదర్శి, జాతీయ సేవారత్న అవార్డ్రగ్రహీత గూడెల్లి యాకయ్య, సాదిక్‌పాష, జయంత్, రాంచందర్, రాము, రవికుమార్, ప్రశాంత్, అశోక్, సంపత్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

అశ్వాపురం,మార్చి05,ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ బాధితుల ఇండ్లకు వెళ్ళి అందజేశారు. జగ్గారం గ్రామానికిచెందిన ఎల్లావుల సంతోష్‌కు 28వేలు, అశ్వాపురంకు చెందిన రాయల సత్యనారాయణకు 60వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార యక్రమంలో జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, పార్టీ సీనియర్ నాయకులు దైద నారాయణరెడ్డి, కందుల కృష్ణారు జనరావు, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, చిలకా వెంకటరామయ్య, దావా వీరస్వామి, లంకెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లెల్ల కుమారస్వామి పెద్దకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మణుగూరు రూరల్,మార్చి 05 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కీ,శే నల్లెల్ల కుమారసా ్వమి 11వ రోజు పెద్దకర్మ కార్యక్రమానికి హజరైన ములుగు ఎమ్మెల్యే సీతక్క, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురిజాల గోపిలు ఆదివారం నల్లెల్ల కుమారస్వామి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఇంకా ఈ కార్యక్రమానికి నెలటూరి సతీష్ రాజా, బూర్గుల కిరణ్‌మోహన్‌లు, రాజకీయ ప్రముఖులు హజరై పూలమాలలు వేసి కుమారస్వామికి నివాళులర్పించారు.

## ప్రభుత్వవిప్‌ను కలిసిన భారతజాగృతి జిల్లా అధ్యక్షులు పవన్‌నాయక్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 5 :

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం భారతజాగృతి జిల్లా అధ్యక్షులు పవన్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా భారత జాగృతి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పవన్‌నాయక్‌ను ప్రభుత్వవిప్ రేగా ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ, యువజన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 5 :



మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో బీఆర్ఎస్‌పార్టీ మండల నాయకులు గన్నెర్ల మల్లిఖార్జునరావు తల్లి రాజమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందడంతో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పోషకాహారం అందించాలి

**- మణుగూరు పిల్లల వైద్యులు డాక్టర్ రామకృష్ణ**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 5 :



పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందజేయాలని, పిల్లల్లో జెండర్ సమస్యలు లేకుండా సమానత్వంతో పెంచాలని పిల్లల వైద్యులు డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ నందు బ్రైట్‌మైండ్ స్కూలులో జరిగిన ఫుడ్స్‌డే, మదర్స్‌డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహిళలు ఇంట్లో పనులు నిర్వహిస్తూనే తమ ఉద్యోగాలల్లో రాణిస్తున్నారన్నారు. తొలుత చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాంబాబు, డాక్టర్ శశిధర్, లాయర్ కవిత, సత్య, భవాని, డైరెక్టర్ రమాదేవి, ప్రిన్సిపాల్ నవ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కంటివెలుగు పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 5 :



మణుగూరు మండలంలో కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి వైద్యపరీక్షలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మండలంలో ఏర్పాటుచేసిన మూడు కంటివెలుగు బృందాలు ఇప్పటివరకు 93 కంటి వైద్యశిబిరాలను నిర్వహించారు. 11,190మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 2,831 మందికి కళ్లజోళ్లు అందజేశారు. మరో 1,388మందికి కళ్లజోళ్లు అవసరమని సిఫారసు చేసినట్లు కంటి వైద్యపరీక్ష నిర్వాహకులు తెలిపారు. మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్, నేత్రవైద్యాధికారి జి.సంజీవరావుల ఆధ్వర్యంలో పర్యవేక్షణ నిర్వహిస్తూ ఆయా టీమ్‌లు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ దినేష్, డాక్టర్ శివరాజు, డాక్టర్ లావణ్య, నేత్రవైద్యులు దివ్య, ప్రశాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీల పొట్ట కొడుతున్న దళారులు

**- రెండు లక్షలకు పైగా పంగ నామ**

**- పోలీసులను ఆశ్రయించిన వసల కూలీలు**

చంద్రుగొండ, మార్చి 5 - ప్రభాతవార్త:



ఊరు కాని ఊరు... దేశం కానీ దేశం.. కనీసం మాట్లాడేందుకు భాష కూడా రాకపోయినా పట్టెడు అన్నం కోసం తమ వారిని వదిలి నెలల కొద్ది పొట్ట చేత పట్టుకొని బబ్రాయ్ గ్రామం దిండూర్ జిల్లా మహారాష్ట్ర నుంచి వలస కూలీలు ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మండలంలో మిర్చి తోటలు కోసేందుకు చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామం అన్నారం తండాకు చెందిన సునీల్‌రాజ్ దళారి జనవరి నెలలో మహారాష్ట్ర నుంచి వలస కూలీలను తమ మిర్చి తోటలతో పాటు కమిషన్ తీసుకుంటూ గ్రామాల్లో మరికొందరి రైతుల మిర్చి తోటలు కోసే క్రమంలో నెల రోజులకు పైగా కోసిన కూలీల డబ్బులు ఇవ్వడం లేదని ఆదివారం వలస కూలీలందరూ స్థానిక పోలీసులను ఆదివారం ఆశ్రయించారు. సునీల్‌రాజ్ మిర్చి తోటలో కోసిన కలీ డబ్బులు రూ.274 లక్షలు పైగా ఇవ్వాల్సి ఉండగా డబ్బులు ఇవ్వడం లేదని స్థానిక పోలీసులను ఆశ్రయించగా పోలీసులు సైతం అన్నారంతండా గ్రామం వెళ్లినట్లు సమాచారం. తమ కూలీ పైసలు ఇప్పించాలని స్థానిక పోలీస్ స్టేషన్ గేట్ ముందు ఎర్రనీ ఎండలో చిన్న పిల్లలతో సహా కూర్చొని ఆ వైపు వచ్చిపోయే వారిని తమ డబ్బులు ఇప్పించాలని వేడుకుంటున్నారు. వారు పడుతున్న బాధలు చూసిన మండల ప్రజలు దళారి నుంచి వెంటనే తమ డబ్బులు ఇప్పించి తమ రాష్ట్రాలకు పంపించాలని పలువురు కోరుతున్నారు. వలస కూలీలు తమ సమస్యను పరిష్కరించాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయబోతున్నట్లు చెప్పారు.

# ఏకే పౌండేషన్ సేవలు అభినందనీయం

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 5:**

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత ప్రభుత్వ కొలువుల పొందేందుకు ఉద్దేశించి ఏకే పౌండేషన్ వ్యవస్థాపకులు కట్టేబోయిన అనిల్‌కుమార్‌చేపడుతున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అదివారం రాత్రి హైదరాబాద్‌లో తన చాంబర్‌లో పోటీ పరీక్షల ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్నయువతకు స్టడీ మెటీరియల్స్ అందించేందుకు ఉద్దేశించి తయారు చేసిన పుస్తకాలను అయన అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చదువును అందించేందుకు ఏకే పౌండేషన్ వ్యవస్థాపకులు ముందుకు రావడం అభినందనీయమని, సేవలను ఇంకా విస్తరింపచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు



డీఈవో రవీందర్‌రెడ్డి, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనివాస్‌యాదవ్, ఐబీఎమ్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మాదగోని మల్లీఖార్జున్‌గౌడ్, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ పథకం ప్రారంభం

**కోదాడ రూరల్, మార్చి 5 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని 22, వార్డులో వేర్వేరుగా ఆదివారం ఆయుష్మాన్ భారత్ పథకం ఈ కేవైసీని వార్డు కౌన్సిలర్లు కోట మధ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, టిఆర్ఎస్ పట్టణ ప్రచార కార్యదర్శి తొగరు మధు, వార్డు పెద్దలు బొర్రా వంశీ. రాచకొండ సత్యం, తాడేపల్లి విజయ్, బంగారపు కరుణాకర్, తిమ్మారెడ్డి తరుణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో కౌని ్సలర్ పెండెం వెంకటేశ్వర్లు ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గండుపునేని పద్మ నాగేశ్వరరావు, తిపిరిశెట్టి సుశీల



రాజు, ఆలేటి పెద్ద సత్యనారాయణ, బెలిదె వెంకటరమణ, తంగెళ్ల సురేష్, ఎర్ర హనుమంతరావు, రాపోలు శ్రీనివాస్, పాయిలి వెంకటేశ్వర్లు, ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్కంఠకు వాయిదాతో తెర

**మునగాల, మార్చి 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కలకోవలో మత్స్యకార్మిక సంఘం ఎన్నిక ఉత్కంఠ వాతావరణానికి వాయిదాతో తెరపడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామంలో మత్స్య కార్మిక సంఘం ఎన్నికలు నిర వ్వహించాల్సి ఉండగా రాజకీయ పక్షాల నేతల పోటాపోటీతో గ్రామంలో ఎన్నికపై ఇప్పటికే రెండు పర్యాయాలు వాయిదా వేశారు. ఎట్టకేలకు సిపిఎం పార్టీకి చెందిన నాయకులు తమదైన శైలిలో కోర్టు నుండి ఉత్ ్తర్వులు తీసుకురావడంతో ఆదివారం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ఎన్నిక నిర వ్వహణకు వచ్చిన సిబ్బందితో గ్రామంలో ఉత ్కంఠ వాతావరణం నెలకొంది. మత్స్య కార్మిక సహకార సంఘంలో 45 మంది సభ్యులు ఉండగా ఇరువురు మృతి చెందగా 43 మంది సభ్యులు ఉండడంతో 36 మంది సిపిఎం పార్టీకి చెందిన వారు కాగా దీనిపై నలుగురు సభ్యులు ఉన్న టిఆర్ఎస్ వారు ఎన్నికను పలుమార్లు అడ్డుకున్నట్లు సిపిఎం నాయకులు ఆరోపిస్తున్నారు. విషయాన్ని గమనించిన పోలీసులు ఘర్షణ వాతావరణం తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా గ్రామానికి ఇరువైపులా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ అధికారి అనారోగ్యగానికి గురయ్యారనే కారణంగా హాజరు కాకపోవడంతో ఉత్కంఠగా



జరగనున్న ఎన్నిక వాయిదా వేసినట్లు ఆర్డీవో కిషోర్‌కుమార్ తెలిపారు. తిరిగి ఎన్నిక తేదీ త్వరలో నిర్ణయించనున్నట్లు తెలిపారు. గ్రామంలో మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు పేర్కొంటున్నారు.భారీ బందోబస్తు:

మండల పరిధిలోని కలకోవలో మత ్స్య సహకార సంఘం ఎన్నికల సందర్భంగా భారీ బందోబస్తు నిర్వహించినట్లు డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మునగాల సీఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటు చోటుచేసుకోకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ ఎన్నిక నిర వ్వహణకు ఐదుగురు సీఐలు, 12 మంది ఎస్ఐలు, 70 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.

# ప్రవేశ పరీక్షకు 468 మంది విద్యార్థులు హాజరు


**నడిగూడెం, మార్చి 5 ప్రభాతవార్త**



2023-34 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర ్యంలో ఇంటర్మీడియెట్ ప్రథమ స ంవత్సరంలో చేరేందుకు గాను ఆదివారం నడిగూడెం ాసాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సీవోఈ సెట్ ప్రశాంతంగా జరిగింది. 504 మంది విద్యార్థులకు గాను 468 మంది విద్యార్థులు హాజరు కాగా 36 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్న ం 1 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించి పకడ్బందీగా ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపారు ్టమెంటల్ ఆఫీసర్ హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**చిట్యాల రూరల్, మార్చి 5 ప్రభాతవార్త**



మండలంలోని గుండ్రాంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ గ్రామశాఖ పూర్వ కమిటీని రద్దు చేసి 14 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునా ్నరు. యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా దొంతరబోయిన శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా దోర్నాల వంశీ, ప్రధాన కార ్యదర్శిగా జిలా ్ల వెంకటేష్, సహాయ కార్యదర్శిగా మహ్మద్ సోహెల్, సలహాదారుడిగా అన్నెబోయిన దిలీప్, కార్యవర్గ సభ్యులుగా కంకల ఉదయ్‌కుమార్, దొ ంతరబోయిన సాయి, రెడపాక కిషోర్, సగ్గాల కిరణ్, చెరుకు రవికాంత్, బొడిగె ప్రశాంత్.

# కార్మికులందరు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరాలి

**హుజూర్‌నగర్ మార్చి 5 ప్రభాతవార్త**



అర్హులైన కార్మికులందరు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ కోరారు. ఆదివారం పట్టణంలోని గోవిందపురంలో జరిగిన ఏఐటియుసి అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటియుసి పోరాట ఫలితమే భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమబోర్డ్ ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి కార్మికుడు బోర్డులో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రమాదబీమా, ఆడ పిల్లల చదు వులకు, పెండ్లిళ్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్మికులందరికీ కేంద్ర ప్రభుత్వం స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం బిల్డింగ్ వర ్కర్ ్స యూనియన్ నూతన పట్టణ అధ్యక్షునిగా ముడుసు పాపారావును ఎ న్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జట్టి ప్రసాద్, రాజు, భాస్కర్, జయరాజు, శాంతయ్య,వెంకటేశ్వర్లు,సామేల్, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి రెండవ ప్రీ ఫైనల్ పరీక్షలు

**నడిగూడెం, మార్చి 5 ప్రభాతవార్త**

పదవ తరగతి విద్యార్థుల రెండవ ప్రీ ఫైనల్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ షెడ్యూల్ ఉత్తర్వులను జారీ చేశారు. ఉదయం 9:30 గంటల నుండి మద్యాహ్నం 12:3ం గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ నెల 15వ తేదీన తెలుగు, 17న హిందీ, 20న ఇంగ్లీష్, 23న గణితం, 25న ఉదయం 9:30 గంటల నుండి 11 గంటల వరకు భౌతికశాస్త్రం, 11:20 గంటల నుండి 12:50 గంటల వరకు జీవశాస్త్రం, 27న సాంఘిక శాస్త్రం పరీక్షలు నిర్వహిస్తారు. 28న ప్రీ ఫైనల్ పరీక్షా ఫలితాలను ప్రకటించి చర్చించాల్సి ఉంటుంది. ప్రశ్నాపత్రాలను పరీక్షా సమయానికి అర గంట ముందు ఒపెన్ చేయాలని ఉత్తర్వులో పేరొ ్కన్నారు. ప్రశ్నాపత్రాలు డీసీఈబీ సూర్యాపేట నుండి పొ ందవచ్చన్నారు. విద్యార్థులను రెండవ ప్రీ ఫైనల్ పరీక్షలకు సిద్ధం చేయాలని సదరు ఉత్తర్వులో పేర్కొన్నారు.

# ఘనంగా సైన్స్ ఫెయిర్ వేడుకలు

**కోదాడ రూరల్, మార్చి 5 ప్రభాతవార్త**

స్థానిక జయ పాఠశాలలో ఆదివారం జయ సృష్టి 2023 పేరుతో సైన్స్



ఫెయిర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ రకాల అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘిశాస్త్ర. జీవశాస్త్రాల్లో విషయాల అనువర్తనాలను సులువుగా అర్ధమయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు. రక్త పరీక్షలు నిర్వహించి మెడికల్ క్యాంపులు, సంస్కృతి సంప్రదయాలు తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసిన డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్‌విసి 33, 37 నమూనాలు, నానో ట్యూబ్ నమూనా, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్సెస్ కం ట్రోల్డ్ బై రిమోట్ ఫుడ్ కోర్టు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడుతూ జయ సృష్టిని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, శా స్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై కెసిఆర్ చిన్నచూపు

**చిట్యాల, మార్చి 5 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తెలంగాణ ప్రభుత్వం, కెసిఆర్ చిన్నచూపు చూస్తున్నారని బిజెపి జిల్లా పార్టీ కార్యవ్గ సభు ్యడు పల్లపు బుద్దుడు విమర్శించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంతో ్యదయ సిద్దాంతంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, ఆహారం అందుబాటులో ఉండేలా వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 1665 రకాల రోగాలకు చికిత్స ఉచిత ంగా అదుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వాటాలు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్ర పథకాలను ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తుందని విమర్శించారు. కేంద్రం అమలు చేస్తున్న అన్ని పథకాలను రాష్ట్ర

# ఖబర్దార్ కోమటిరెడ్డి పద్ధతి మార్చుకో

*నెల్లికుదురు, మార్చి 5, ప్రభాతవార్త*



ఖబర్దార్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నీ పద్ధతి మార్చుకో, ఒక్కర్ని అనే ముందు నీ గతి ఏమిటో చూసుకోమ్మని రాష్ట్ర ఎంపిటీసి సంఘం ప్రధాన కార్య దర్శి, మండలంలోని నైనాల ఎంపిటీసి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ హెచ్చరించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.....కోమటిరెడ్డి వెంక ట్‌రెడ్డి అనే నీకు ఎంపిగా ఉండాల్సి న లక్షణాలు లేవ న్నారు. కేవలం మాట మాట్లాడటం కూడ రాని నీవు గౌడ్ సహోదరుడైనా చెరుకు సుధాకర్‌ని చంపుతానిని బెదిరిస్తావా..నీ మాటలన్నీ తెలంగాణ సమాజానికి యూట్యూబ్ ద్వార లీకైనందున ఎంపిగా నీవు మాట్లాడిన మాటలపై సభ్య సమాజం సిగ్గుపడ్తుందన్నారు. ఎంతమందిని నీవు చంపిస్తావని, ఎన్ని అస్పత్రులు కూల్చుతావని ప్రశ్నించారు. గౌడబిడ్డలే నీకు ఎంపిగా భవిష్యత్ ఇచ్చిన విషయం మర్చిపోయవా అన్నారు. ఇప్పటికైన నీకు జ్ఞానోదయమైతే వెంటనే చెరుకు సుధా కర్‌తోపాటు కుటుంబ సభ్యులకు క్షమాపన చెప్పాలని లేనియెడల గౌడలంతా ఏకమై నిన్ను ప్రశ్నించడానికి వస్తామన్నారు. కాంగ్రేస్‌పార్టీలో ఉంటూ,కాంగ్రేస్ పార్టీకి కీడు తలపెడ్తున్న ద్రోహి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అధిష్టానం క్రమశిక్షణ చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆయుష్మాన్ భారత్ పథకం ప్రారంభం

*కోదాడ రూరల్, మార్చి 5 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలోని 22, వార్డులో వేర్వేరుగా ఆదివారం ఆయుష్మాన్ భారత్ పథకం ఈ కేవైసీని వార్డు కౌన్సిలర్లు కోట మధ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్బంగా వార్డు ప్రజలకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, టిఆర్ఎస్ పట్టణ ప్రచార కార్యదర్శి తొగరు మధు, వార్డు పెద్దలు బొర్రా వంశీ. రాచకొండ సత్యం, తాడేపల్లి విజయ్, బంగారపు కరుణాకర్, తిమ్మారెడ్డి తరుణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో కౌని ్సలర్ పెండెం వెంకటేశ్వర్లు ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గండుపునేని పద్మ నాగేశ్వరరావు, తిపిరిశెట్టి సుశీల రాజు, ఆలేటి పెద్ద సత్యనారాయణ, బెలిదె వెంకటరమణ, తంగెళ్ల సురేష్, ఎర్ర హనుమంతరావు, రాపోలు శ్రీనివాస్, పాయిలి వెంకటేశ్వర్లు, ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షకు 468 మంది విద్యార్థులు హాజరు

*నడిగూడెం, మార్చి 5 ప్రభాతవార్త*



2023-34 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర ్యంలో ఇంటర్మీడియెట్ ప్రధమ స ంవత్సరంలో చేరేందుకు గాను ఆదివారం నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సీవోఈ సెట్ ప్రశాంతంగా జరిగింది. 504 మంది విద్యార్థులకు గాను 468 మంది విద్యార్థులు హాజరు కాగా 36 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నా ం 1 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించి పకడ్బందీగా ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపారు ్టమెంటల్ ఆఫీసర్ హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామదహనం- రేపు హోళీ

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఖానాపూర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాచమల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్ హాజరయ్యారు.హిందూ ఉత్సవ సమితి అల్లాడి వెంకటేశ్వర్లు, విడిసి అధ్యక్షులు సతీష్‌రావు దేశ్‌పాండే, తిమ్మాపూర్ డివిసి అధ్యక్షులు బిసి రాజన్న, ఆలయ పురోహితులు, వేదశాస్త్ర పండితులు శ్రీమాన్ చక్రపాణి, బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిసుపాఇ వెంకటప్పయ్య, హిందూ ఉత్సవ సమితి సభ్యుల సమక్షంలో ఖానాపూర్‌లో 6వ తేది సోమవారం రోజు రాత్రి కామదహనం, అలాగే 7వ తేది మంగళవారం రోజు హోళీ పండుగను జరుపుటకు నిర్ణయించారు. కావున ఖానాపూర్ ప్రజలందరూ మంగళవారం రోజున హోళీ పండుగను జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మెనపల్లి లక్ష్మణ్, గంటసాల గంగాధర్, బాలసంకుల రాజేంధర్‌సింగ్, లక్ష్మీనారాయణ, చింతామణి శ్రీనివాస్ కృష్ణస్వామి, కౌట మహేష్, వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేష్, తోట సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ ఫెయిర్ వేడుకలు

*కోదాడ రూరల్, మార్చి 5 ప్రభాతవార్త*



స్థానిక జయ పాఠశాలలో ఆదివారం జయ సృష్టి 2023 పేరుతో సైన్స్ ఫెయిర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ రకాల అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘిశాస్త్ర. జీవశాస్త్రాల్లో విషయాల అనువర్తనాలను సులువుగా అర్థమయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు. రక్త పరీక్షలు నిర్వహించి మెడికల్ క్యాంపులు, సంస్కృతి సంప్రదయాలు తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసిన డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్‌విసి 33, 37 నమూనాలు, నానో ట్యూబ్ నమూనా, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్సెస్ కం ట్రోల్డ్ బై రిమోట్ ఫుడ్ కోర్టు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడుతూ జయ సృష్టిని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, శా స్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, ఉపాధ్యాయులు,

## నెల 8న తొర్రూరుకు కేటీఆర్ రాక

*తొర్రూరు రూరల్,మార్చి05,ప్రభాతవార్త*



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8న బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, రాష్ట్ర ఐటి,పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ తొర్రూరుకు వస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఆదివారం హెలిప్యాడ్, బహిరంగ సభాస్థలం, పార్కింగ్ స్థలాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 20వేలమంది మహిళలతో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు. పట్టణ అభివృద్ధి మీద సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవార్, డిఆర్‌డివో, ఆర్డివో, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలతో 500 మందికే ర్యాలీలో అనుమతి

### - భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని భైంసా పట్టణంలో జరిగే ఆర్ఎస్ఎస్ ర్యాలీకి హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా 500 మంది వరకే ర్యాలీలో అనుమతి ఉందని, ప్రార్థన స్థలాలకు 300 మీటర్ల దూరం నుంచే ఈ ర్యాలీ నిర్వహించాలని, భైంసాలోని శిశుమందిర్ పాఠశాల నుంచి 3 కిలోమీటర్ల మేర ఆర్ఎస్ఎస్ ర్యాలీ కొనసాగుతుందని భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. గతంలో క్రిమినల్ కేసులు ఉన్నవాళ్ల ర్యాలీలో పాల్గొనవద్దని, అలా ఎవరైనా కనిపిస్తే తప్పకుండా కేసులు నమోదు చేస్తామని ఏఎస్పీ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతమైన భైంసా పట్టణంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఆర్ఎస్ఎస్ ర్యాలీని విజయవంతం చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై కెసిఆర్ చిన్నచూపు

*చిట్యాల, మార్చి 5 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తెలంగాణ ప్రభుత్వం, కెసిఆర్ చిన్నచూపు చూస్తున్నారని బిజెపి జిల్లా పార్టీ కార్యవ్గ సభు ్యడు పల్లపు బుద్దుడు విమర్శించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంతో ్యదయ సిద్ధాంతంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, ఆహారం అందుబాటులో ఉండేలా వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 1665 రకాల రోగాలకు చికిత్స ఉచిత ంగా అదుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వాటాలు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్ర పథకాలను ప్రజలకు అందు బాటులో లేకుండా చేస్తుందని విమర్శించారు. కేంద్రం అమలు చేస్తున్న అన్ని పథకాలను రాష్ట్ర ప్రజలకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

## జిల్లాలో ఉపాధిహామీ పనులు ప్రారంభం

*మహబూబాబాద్,మార్చి05,ప్రభాతవార్త:*

జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఉపాధిహామి పనులు ప్రారంభమయ్యాయని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామి పనులకు హాజరుకావాలనుకుంటున్న కూలీలు తమతమ గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ లేదా పంచాయతీ సెక్రటరీలను సంప్రదించి పనిని తక్షణమే పొందవచ్చున్నారు. అలాగే ఉపాధిహామీ పనికి సంబందించి ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసి గరిష్టంగా రూ.257 పొందవచ్చున్నారు. రోజువారి వేతనం చేసిన పనిని బట్టి మత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిలాఋ్లలోని ఉపాధిహామి కూలీలు సద్వినియోగం

# బుడియా బాపు బోగ్ భండారో ఉత్సవాల్లో రామ్మూర్తినాయక్

కారేపల్లి, (ప్రభాతవార్త, మార్చి 5

బుడియా బాపు బోగ్ బండారో ఉత్సవాల్లో వైరా నియోజకవర్గ ఇంచార్జి దారావత రామ్మూర్తి నాయక్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సింగరేణి మండలం హోలియా తండాలో బోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొన్నారు. జగదాంబ మాత జెండాలను చేతబట్టి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైరా నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ సాధువుల సమక్షంలో సేవాలాల్ మహారాజ్‌కు బోగ్ బండారో సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ లోకకళ్యాణం కోసం ప్రతి బాధ్యతాయుతంగా మెలగాలని కోరారు. ఆనాటి నాయకులు చూపిన బాట ముందు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. సమాజంలో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.





ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బన్సీలాల, ఎంపిటిసి మూడు జ్యోతిమోహన్, ఇస్లావత్ కిషన్, లకావత్‌రాజేష్, ఇస్లావత్ వీరన్న, రాంప్రసాద్, బాలాజీ, మహేష్, అశోక్, దేవా, లక్ష్మణ, కిషన్ మోహన్, సంజయ్, ఆలిండియా బంజారా సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు బానోతుతారాబాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు చందూనాయక్, టౌన్ అధ్యక్షురాలు బూక్యా అనిత, జిల్లా మహిళా కార్యదర్శి భూక్యా అరుణ, జిల్లా ఉపాధ్యక్షురాలు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విడిజి2 నంబూరి మధు ఘన విజయం

వైరా, మార్చి05,(ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఈ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2గా వైరాకు చెందిన లయన్ నంబూరి మధుసూదన్‌రావు ఘన విజయం సాధించారు. నల్గొండలో జరిగిన జిల్లా ఎన్నికల్లో 113 ఓట్లతో గెలుపొందారు. మొత్తం ఓట్లు 255 కాగా సత్యనారాయణరెడ్డి 71 ఓట్లు వచ్చాయి. నంబూరి మధు మాట్లాడుతూ నాపై నమ్మకంతో గెలిపించిన క్లబ్‌లలో ఉన్న నాయకులు అందరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. విడిజి2గా జిల్లాను నెంబర్‌వన్ ఉంచుతానని నా వంతు సహాయ సహకారాలు జిల్లాకు అందించి సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటానని తెలిపారు. నంబూరి మధు గెలుపు పట్ల జిల్లా లయన్స్‌క్లబ్ నాయకులు పివిస్‌టిలను, ఆర్‌సిలను, జెడ్‌సిలు, డిసిలు, పిడిజిలు సభ్యులు పలు రాజకీయ నాయకులు అందరూ అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శీలం వెంకటనర్సి రెడ్డి, పొదిలి హరినాథ్, యడ్లపల్లి వీరయ్యచౌదరి, కట్ల రంగారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పసుపులేటి మోహన్‌రావు, కర్నాటి హనుమంతరావు, మాదినేని దుర్గాప్రసాద్, కట్టా కృష్ణార్జున్‌రావు, రాజశేఖర్, రామాలయం చైర్మన్





మిట్టపల్లి సత్యంబాబు, మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, సిపిఎం పార్టీ నాయకులు బొంతు రాంబాబు, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, గ్రేట్ విజన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌గౌడ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, జిఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, రీజియన్ చైర్మన్ దారా శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, మైక్రో క్యాబినెట్ సభ్యులు పెరుమాళ్ళ కృష్ణమూర్తినత, మిట్టపల్లి నర్సింహారావు, మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీత, డాక్టర్ కోటయ్య, కర్నాటి నందిని, దారెల్లి పవిత్రకుమారి, బత్తుల గీత, డేడికుమారి, లయన్స్ సభ్యులు కొత్తా వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, నాళ్ళ నాగమల్లేశ్వరి, శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, చింతనిప్పు వెంకటయ్య, కాటేపల్లి నాగి, పోలా శ్రీనివాసరావు, మచ్చా రామారావు, యనమద్ది శ్రీనివాసరావు, మధిర క్లబ్ అధ్యక్షులు చారుగొండ్ల నర్సింహారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, గద్దె నీరజ, పుష్పలత, దొడ్డా సుధాకర్, నూకల అన్నపూర్ణ, రాయపూడి రజని, రంగా వాసవి, రంగా సత్యనారాయణ, మాదినేని లక్ష్మణరావు, పుప్పాల అనంతరామయ్య, కొణతాలపల్లి సుబ్బారావు, పాయల నాగేశ్వరరావు, నల్లమల ప్రసాద్, కొల్లా రాంబాబు, ఎంఆఎఫ్ కట్టా శేఖర్‌బాబు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయ్, పూరుకొండ వెంకటేశ్వరరావు, మాటేటి రవికుమార్ అభినందనలు తెలియజేశారు.

# రహదారి ప్రక్కన పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించిన కమీషనర్

వైరా, మార్చి05,(ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ కమీషనర్ అనిత ఆదివారం పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైరా మున్సిపాలిటీలోని వైష్ణవి పాల ఫ్యాక్టరీ వద్ద నుండి వైరా వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రక్కన ఉదయం 4.30 గంటల నుండి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ కమీషనర్ అనిత నిర్వహించారు. కమీషనర్ అనిత స్వయంగా దగ్గర ఉండి



మున్సిపాలిటీ కార్మికులతో జెసిబి ట్రాక్టర్లు, దోజర్‌లు పెట్టి రోడ్డు ప్రక్కల శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ అనిత మాట్లాడుతూ రహదారి ప్రక్కన ఉన్న చెత్త, పిచ్చి మొక్కలు ప్రమాదకరం ఉండటంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు తడి, పొడి బుట్టలు ఉపయోగించాలని, మనం మన పరికరాలను శుభ్రంగా ఉంచాలని, మన మున్సిపాలిటీ కూడా శుభ్రంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్రు నాగరాజు, పలువురు మున్సిపాలిటీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ప్రీతి మృతి కారకులను కఠినంగా శిక్షించాలి

మహబూబాబాద్,మార్చి05,(ప్రభాతవార్త:

ఇటీవలె సీనియర్ వైద్యవిద్యార్థి సైఫ్ వేదింపులు భరించలేక ఆతహత్యకు పాల్పడ్డ వైద్యవిద్యార్థి దారావత్ ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని గిరిజన సామాజిక చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం అంబేద్కర్ సెంటర్‌లో మాట్లాడుతూ.. నిందితునితోపాటు హెచ్ఓడి, ప్రిన్సిపల్‌పై ఎస్సీ,ఎస్టీ కేసునమోదు చేయాలని కోరారు. ప్రీతి చనిపోయి 15రోజులు కావోస్తున్నా ఇప్పటివరకు ఆమె మరణంపై స్పష్టత ఇవ్వకపో వడం చోచనీయం అన్నారు.ఈ కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతుందని వెంటనే సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి నిందితులను కఠినంగా



శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామ సంజీవరావు, దుడ్డెల రాంమూర్తి, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బొడ రమేష్, వద్దరిసంఘం రాష్ట్ర నాయకులు గుంజె హన్మంతు, ఎబిఎస్,ఎమ్మార్పిఎస్ నాయకులు గునగంటి వెంకన్న, మందుల వీరన్న పాల్గొన్నారు.




## 7న వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం



కారేపల్లి, (ప్రభాతవార్త, మార్చి 5

కారేపల్లి సంత ఆవరణలో గల శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం కళ్యాణమహోత్సవం నిర్వహిస్తారని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిటి తెలిపింది. ప్రతి ఏడాది హోళీ రోజున స్వామివారి కళ్యాణం నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠాహోమం, నిర్వహిస్తారన్నారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని దేవాదాయ శాఖ సిబ్బ ంది పగడాల మోహనకృష్ణ కోరారు.

## పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



కారేపల్లి, (ప్రభాతవార్త, మార్చి 5

సింగరేణి మండలం గేటురేలకాయలపల్లి కాంగ్రెస్‌నాయకులు ఎదలపల్లి నారాయణ రమణ దంపతుల కుమార్తె సంజన పుష్పాలంకరణ వేడుకల్లో ఆదివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, మాజీ ఎంపిటిసి గద్దం వెంకటేశ్వర్లు గణితి రామారావు, సూర్యనాయక్, ఈసాల చాయదేవి, ఈసాల వెంకటేశ్వర్లు, తారాచంద్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



కామేపల్లి, మార్చి 5 (ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం గ్రామ సమీపంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.ఇల్లందు నుండి ఖమ్మం వెలుతున్న కారు మరో కారుని ఢీకొట్టింది.ఈ సంఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలైయ్యాయి.మరొకరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం స్థానికులు తరలించారు.

# గడప గడపకు కాంగ్రెస్: మానవతారాయ్

## పుల్లయ్య బంజర్ లో హాథ్ సే హాథ్ జోడో యాత్ర



కల్లూరు, మార్చి 05, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమాన్ని ఆదివారం టిపిటిసి అధికార ప్రతినిధి, నిరుద్యోగ జేఏసి చైర్మన్ కోటూరి మానవతారాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రేవంత్‌రెడిడన పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకుని పుల్లయ్య బంజర్ గ్రామంలో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ పార్టీని 2024లో అధికారాన్ని తీసుకురావడం కోసం ప్రతి ఒక బూత్ స్థాయి కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియూసి జాతీయ నాయకులు రావి నాగేశ్వరరావు, ఎస్టీ విభాగ రాష్ట్ర కార్యదర్శి భూక్యా శివకుమార్ నాయక్, దామాల రాజు, లక్కిరెడ్డి గోపిరెడ్డి, జక్కు కృష్ణయ్య, మాడిశెట్టి రామారావు, పెద్దబోయిన వెంకటేశ్వరరావు, ముస్లిం మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజి, కిసాన్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కర్నాటి వెంకటరెడ్డి, ముస్లిం పట్టణ కార్యదర్శి షేక్ జానీపాషా, ఇడుపులపాటి కృష్ణ, గుగులోత్ కృష్ణ నాయక్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## మూడు వేల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యం

### ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి



తల్లాడ, మార్చి 05, (ప్రభాతవార్త)

ప్రతి గ్రామపంచాయితీలో 200 మందికి ఉపాధి పనులు కల్పించడం కోసం పనులు గుర్తించడం జరిగిందని ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ రోజుకు 3 వేల మందికి ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ లక్ష్యాలకు అనుగుణంగా పనులు గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం వెయ్యి మంది వరకు కూలీలు హాజరవుతున్నారని, త్వరలోనే రెట్టింపు అయ్యే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. కూలీలు రోజుకు 5 గంటల పాటు పనులు చేస్తే కేంద్ర ప్రభుత్వం అమలుచేసే కనీస వేతనం రూ. 257/-లు కూలి గిట్టుబాటు అవుతుందని, పనులకు హాజరై పనిచేయకపోతే ప్రయోజనం ఉండదన్నారు. ప్రస్తుతం కాలువల్లో పూడిక పనులు తీయడం జరుగుతుందని, జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరు పనులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి పనులు సజావుగా జరగటం కోసం ప్రజాప్రతినిధులు, ఉపాధి సిబ్బంది సహకరించాలని కోరారు.

## కందుకూరులో జాతీయ స్థాయి ఒంగోలు ఎద్దుల పోటీలు

### ఎద్దుల బండ లాగుడు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, మార్చి 05, (ప్రభాతవార్త):

సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వస్వామి కళ్యాణ మహోత్సవం వేడుకల సందర్భంగా పల్లె సంస్కృతి చాటి చెప్పే విధంగా జాతీయ స్థాయి ఒంగోలు వృషభ రాజముల బండ లాగుడు పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా 5,6,7,8వ తేదీలలో నాలుగు రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి బంగోలు జాతి వృషభ రాజముల బండ లాగుడు ఎడ్ల పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ భారతదేశ సాంప్రదాయంలో రైతాంగ ప్రతీకకు చైతన్యంగా భావించే రైతన్నలకు వ్యవసాయ పనులకు చేదోడు వాదోడుగా ఉండే ఎద్దులను, వాటి చరిత్రను కాపాడాలని రాబోయే తరానికి ఎద్దుల ప్రాముఖ్యతను తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రముఖ విద్యాధికులు, హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి సహకారంతో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామస్తులు ఎద్దుల బండ లాగుడు పోటీలు, పురుషులకు కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీలను జ్రలందరూ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు. ఈ ముగింపు కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపిలు బండి పార్థసారథిరెడ్డి, నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, వేంసూరు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, వెంకటేశ్వరస్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు రాయల సత్యనారాయణ, ఉప సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గొర్ల ప్రభాకర్‌రెడ్డి, ఉపేంధర్‌రెడ్డి, అప్పారావు, మారోజు సురేష్,, బండి జగదీష్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మురళి, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు



తల్లాడ, మార్చి 05, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన ఇస్నేపల్లి శ్రీనివాసరావు కుమార్తె అన్నప్రాసన వేడుకకు తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోటారెడ్డి, వెంకటలాల్, గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్‌రావు, దొడ్డా చిన్న శ్రీను, తుమ్మలపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ఇంటర్ ప్రవేశ పరీక్ష



కల్లూరు, మార్చి 05, (ప్రభాతవార్త)

కల్లూరు గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి గాను ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 480 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 225 మంది విద్యార్థినిలు, 244 మంది విద్యార్థులు హాజరు కాగా, 22 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

## దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



కల్లూరు, మార్చి 05, (ప్రభాతవార్త)

కల్లూరులోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఈ నెల 10వ తేదీ వరకు జరుగుతున్నాయని ఆలయ పరిపాలకులు ఎస్‌విడి. ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పుణ్యాహవాచనం, రక్షాబంధనం, తీర్థ ప్రసాదం తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం శ్రీనివాసరావుతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పెద్ద చెరువు కట్టపై ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయంలో మహిళా భక్తులు సౌభాగ్య కైలాస గౌరీ నోము పూజలు జరిగాయి. ఈ పూజలలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఐఈఎస్‌లో ర్యాంకు సాధించిన భరత్‌కు సన్మానం



తల్లాడ, మార్చి 05, (ప్రభాతవార్త)

ఐఈఎస్‌లో 48వ ర్యాంకు సాధించిన మండల పరిధిలోని గోపాలపేట గ్రామానికి చెందిన నున్నా వెంకట కృష్ణారావు, పద్మ దంపతుల కుమారుడు భరత్‌ను ఆదివారం గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, పొన్నం కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి వెంకటయ్య, లైన్స్ క్లబ్ ప్రతినిధులు మారెళ్ళ వెంకటయ్య, స్థానిక నాయకులు నున్నా పెద్ద తిరుమలరావు, రిటైర్డ్ అధికారి నున్నా జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం

### చావా ఆధ్వర్యంలో వేలాదిగా తరలిన ప్రజలు



తిరుమలాయపాలెం, మార్చి 5, ప్రభాతవార్త :
పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు గ్రామాల నుండి వేలాది మంది శ్రీనన్న అభిమానులు పార్టీలకు అతీతంగా తరలివెళారు. ఈ సందర్భంగా తొలుత కొక్కిరేణి రామాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ర్యాలీని చావా శివరామకృష్ణ ఆదివారం ప్రారంభించారు. ఆత్మీయ సమ్మేళనానికి వేలాదిమంది శ్రీనన్న అభిమానులు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి ఖమ్మం రూరల్ , తిరుమలాయపాలెం మండలాల నుండి ప్రజలు హాజరైనందుకు ఆయన ప్రతి ఒక్కరు అభినందనలు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ సమ్మేళనంతో శ్రీనన్న అభిమానులలో నూతన ఉత్సాహం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరిగద్దు ఉపేందర్, ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ కో ఆప్షన్ సభ్యులు సైపుద్దీన్, దొడ్డి సాంబయ్య, పుల్లూరి నాగరాజు, జాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ



ముదిగొండ,మార్చి 5, ప్రభాతవార్త :
మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి కళ్యాణలక్ష్మీ చెక్కులు మధిర నియోజకవర్గ శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదివారం పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ముదిగొండ సర్పంచ్ మందారపు లక్ష్మీ, వెంకన్న, జడ్పీటీసీ పలుపులేటి దుర్గ, దామోదర్ పాల్గొన్నారు.

## పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం

డోర్నకల్,మార్చి05,ప్రభాతవార్త:
డోర్నకల్ మున్సిపాలిటీ ఇంటి పన్ను విషయంలో భారీమొత్తంలో పన్నులు వేస్తూ సామాన్యప్రజల నడ్డి విరుస్తుందని డోర్నకల్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఖాదర్‌బాబా ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో కనీస వసతులు కూడా లేవని, స్థానిక కురగాయల మార్కెట్‌లో టూవీలర్ పార్కింగ్ కూడా లేదన్నారు. డ్రైనేజీ తదితర ఏ ఒక్కటి సరిగా లేదని అయినా పన్నులు మాత్రం సకాలంలో కట్టాలంటున్నారని ఆరోపించారు. ధనికరాష్ట్రం అని చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వం అందరు కూడా ధనికులే ఉంటారని భారీమొత్తంలో పన్నులు వేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. సంవత్సరానికి ఒకసారి కూడా దోమల మందు పిచికారి చేయరని, బ్లీచింగ్ ఫౌడర్ అసలుకే వేయట్లేదని ఇవన్నీ వదిలేసి కేవలం ఇంటిపన్నుల మీదనే వారి దృష్టి ఉంటుందన్నారు. ఇప్పటికైనా డోర్నకల్ మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## హనీ ట్రాప్‌లో పడొద్దు-ఎస్సై పవన్‌కుమార్

మరిపెడ,మార్చి05,ప్రభాతవార్త:
మీకు తెలియని కొత్త సెల్‌నెంబర్స్ నుండి వచ్చే వీడియోకాల్స్ ప్రజలు లిఫ్ట్ చేసి హనీట్రాప్‌లో చొక్కొద్దని మరిపెడ ఎస్సై పవన్‌కుమార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో సైబర్ నేరాల్లో భాగంగా హనీట్రాప్‌కు సంబందించి సైబర్ నేరాలు బాగా జరుగుతున్నాయన్నారు. స్త్రీ,పురుషులు అనే తేడా లేకుండా ఈ హనీట్రాప్‌లో చిక్కుకుంటున్నారన్నారు. మీకు తెలియని కొత్త నెంబర్ల నుండి వచ్చే సందేశాలలో నేను సింగిల్ నాకు కొత్త ఫ్రెండ్ కావాలి, మీతో కలిసి మాట్లాడాలి అంతా ఆన్‌లైన్‌లోనే అంటూ పరిచయం చేసుకొని కొన్నిగంటల్లోనే మీకు వీడియోకాల్స్ చేస్తారన్నారు. అలా వచ్చే వీడియోకాల్స్‌ని (వాట్సప్,ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్) లిఫ్ట్ చేయకూడదన్నారు. ఒకవేళ లిఫ్ట్ చేయాల్సి వస్తే కెమెరాకు చేయి అడ్డంగా ఉంచాలన్నారు. తెలిసిన వారైతేనే ఫోన్‌లో మాట్లాడాలన్నారు.

## గాయపడ్డ జర్నలిస్టుకు కందాళ రూ. 30వేలు ఆర్థిక సాయం



తిరుమలాయపాలెం, మార్చి 5, ప్రభాతవార్త :
రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్టుకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ రూ. 30వేలు ఆర్థిక సహాయాన్ని ప్రవీణ కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చు నిమిత్తం ఆదివారం అందించారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలంలో పత్రిక విలేఖరిగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్‌కుమార్ సుమారు 5రోజుల క్రితం ఖమ్మం నుండి తన సొంత గ్రామమైన పిండిప్రోలు గ్రామానికి వస్తుండగా మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం జరగగా ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో సస్త్రసికిత్స నిర్వహించిన డా॥ ప్రవీణ్కుమార్ నెమ్మదిగా కోరుకుంటున్నారు. స్థానిక రిపోర్టర్ల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రమాదం జరిగిన మరుసటి రోజు హాస్పిటల్‌కి వెళ్ళి ప్రవీణ్‌కుమార్‌ని పరిశీలించి డాక్టర్లతో మాట్లాడి అతనికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కొంచెం ఆర్థిక ఇబ్బందులుపడుతున్న విషయాన్ని స్థానిక విలేకరుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమని పంపించి రూ. 30వేలు ఆర్థిక సహాయం అందించారు. పాలేరు నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ, పత్రికా రిపోర్టర్లు ఐ న్యూస్ నాగరాజు, మన తెలంగాణ రిపోర్టర్ బార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన భట్టి

ముదిగొండ,మార్చి 5, ప్రభాతవార్త :



మండలంలోని మండలంలోని బాణాపురం గ్రామంలో పాలేరు మాజీ శాసనసభ్యులు బాజీ హన్మంతు మనవడి రిసెప్షన్‌కు హాజరై వధూవరులను మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క ఆదివారం పాల్గొని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తమ్మారపు వేణు, చిత్రపటానికి పూలమాట వేసి నివాలుర్పించారు. అనంతరం వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదే విధంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న భాణాపురం డీలర్ వెంకటేశ్వర్లను పరామర్శించి ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఇటీవల ఈ యాక్సిడెంట్‌లో



గాయపడిన చట్టు నగేష్‌ను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, బుల్లెట్‌బాబు, మట్ట రవీందర్‌రెడ్డి ప్రముఖ న్యాయవాది బాజీ, జలావతి, బాణాపురం సర్పంచ్ ఆవుల లక్ష్మారమా, వట్టుకూటి వెంకటేశ్వర్లు, పెద్దపిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉన్నం పూర్ణచంద్రరావు, దమ్మలపాటి రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీవైద్యనాథస్వామి దేవాలయంలో భక్తులకు అన్నదానం

నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:



నేలకొండపలి లోని శ్రీవైద్యనాథ స్వామి దేవాలయం నందు ఆదివారం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల శివరాత్రి పండుగ రోజున స్వామి వారి కళ్యాణోత్సవ ఘనంగా నిర్వహించిన విషయం విధితమే. కాగా, స్వామి వారి కళ్యాణోత్సవం జరిగిన తర్వాత పదహారు రోజుల పండుగను పురస్కరించుకుని భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు పురాణం దివాకరశర్మ తెలిపారు. ఆలయ పాలక మండలి సభ్యులతో పాటు గ్రామ ప్రముఖులు, పెద్దలు అందజేసిన విరాళాలతో అన్నదానం కార్యక్రమంను నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఇందుకు సహకరించిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




## మందిర ప్రతిష్ఠ దినోత్సవం, కోతకాల పండుగ

నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:
బైరవునిపల్లి గ్రామం నందు సెవంత్ డే అడ్వెంటిస్ట్ చర్చి సంఘ కాపరి ఊటుకూరి జాన్ సుధాకరరావు ఆధ్వర్యంలో 18వ మందిర ప్రతిష్ఠ దినోత్సవ, కోతకాల పండుగ కార్యక్రమం ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈస్ట్ తెలంగాణ సెక్షన్ ఆఫ్ సెవంత్ డే అడ్వెంటిస్ట్ (ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల) ప్రసిడెంట్ టిడి ఫ్రాంచెస్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు అందరికి ప్రభువని, దేవుని సన్నిధికి వస్తే అందరిని ప్రేమిస్తాడని ఆయన చెప్పారు. బాధలు, అవసరాలు, అక్కరలు ఉన్నప్పుడే దేవునిని అడగాలని ఆయన అన్నారు. పాస్టర్ వడ్లమూడి దేవిడ్‌రాజు అధ్యతన జరిగిన ఈ సభలోఎగ్జిక్యూటివ్ సెక్రటరి కే.జాన్ సుందరరావు, ట్రెజరర్ చంద్రశేఖరం, ముదిగొండ సర్కిల్ పాస్టర్ నామ పాల్ పాల్గొని ప్రసంగించారు. ఈ సభలోనాయకులను సంఘ పెద్దలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైరవునిపల్లి దంపతులు, పాస్టర్స్ అజయ్, మధు, యాకోబు, భక్తులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ విగ్రహాల జోలికొస్తే సహించేదిలేదు

నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:
గత కొద్ది రోజులుగా పాలేరు నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలల ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను కావాలని కొందరు తొలగిస్తున్నారని, వైఎస్సార్ విగ్రహాల జోలికి ఎవ్వరైనా వస్తే సహించేదిలేదని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ హెచ్చరించారు. ఆదివారం నేలకొండపలి లో విలేకరులతో జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదప్రజల గుండెలలో ఉన్నారని ఆయన చెప్పారు. వైఎస్సార్ విగ్రహాలను తొలగించడం మంచి పద్ధతి కాదని చెప్పారు.

## ప్రమావశాత్తు సాగర్ కాలువలో పడి వ్యవసాయ కూలీ గల్లంతు

నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:
రాజేశ్వరపురం గ్రామం వద్ద గల సాగర్ కాలువలో ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు వ్యవసాయ కూలీ కాలు జారి నీటిలో పడి గల్లంతైన సంఘటన జరిగింది. కుటుంబ సభ్యులు, తోటి కూలీలు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా పుల్లలచెరువు గ్రామంకు చెందిన కేసనపల్లి రూప అనే యువతి కుటుంబ సభ్యులతో కల్సి చెరుకు నరికే పని నిమిత్తం రాజేశ్వరపురం గ్రామంకు వలస వచ్చారని వారు చెప్పారు. సాయంత్రం సదరు యువతి బహిర్భూమికి వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడి గల్లంతైనట్లు చెప్పారు. గల్లంతైన రూప కోసం కుటుంబ సభ్యులు,

# 'క్రీడల' కుటుంబం సాయంకోసం ఎదురుచూపు

**- తండ్రి ఆటో డ్రైవర్... పిల్లలు స్పోర్ట్స్‌లో రాణింపు**
**- నేషనల్‌మీట్‌కు వెళ్లేందుకు ఆర్థిక ఇబ్బందులు**
**- దాతలు సాయం చేస్తే మరో గోల్డ్ మెడల్**

కొత్తగూడెం స్పోర్ట్స్, మార్చి 5 - ప్రభాతవార్త:

ఆ కుటుంబంలో ఉన్న ముగ్గురు పిల్లలు క్రీడల్లో రాణిస్తున్నారు. చదువుతో పాటు అందరూ క్రీడల్లో మంచి పట్టు ఉన్న వారే... తండ్రి ఆటో నడుపుతూ కుటుంబ పోషణ చేస్తున్నాడు. తండ్రి ఆశయ సాధన కోసం పిల్లలు క్రీడల్లో ప్రతిభ కనపరుస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపర్చి బంగారు పతకం సాధించిన వారు ఇప్పుడు జాతీయ స్థాయిలో పోటీ పడేందు ఎంపికయ్యారు. అయితే తండ్రి ఆటో నడిపితే వచ్చే సంపాదన కుటుంబ పోషణకే సరిపోతుంది. ఇక రాష్ట్రాలు దాటి పోవాలంటే ఆర్థిక ఇబ్బందులు అడ్డుకుంటున్నాయి. తండ్రి ఆశయ సాధనతో పాటు వారి ధృఢ సంకల్పంతో మంచిగా క్రీడల్లో రాణిస్తున్నా కానీ ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి వారు పైకి ఎదగకుండా చేస్తున్నాయి. ఇంతమంచి పిల్లలు భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తెచ్చే వారికి దాతలు చేయూతనిస్తే తెలంగాణ సత్తా ఏంటో చాటిచెప్తామని చెప్తున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం మైదానంలో తనను కలిసిన వార్తా ప్రతినిధితో మాట్లాడుతూ...



చుంచుపల్లికి చెందిన మాలోత్ రాము ఆటో డ్రైవర్. చిన్నతనంలో కరాటేలో ప్రవేశం ఉంది. మైదానంలో రోజూ సాధన చేయడం అలవాటు. రాము పెద్ద కుమార్తె ఇందు కొత్తగూడెంలోని ఒక కళాశాలలో సీఈసి ద్వితీయ సంవత్సరం, చిన్న కుమార్తె సంగీత బైపీసీ పథమ సంవత్సరం చదువుతున్నారు. వీరిద్దరూ క్రీడాకారులతో కలిసి కోచ్ నరేష్ సూచనలతో, వెటరన్ అథ్లెట్ సముద్రాల శ్రీనివాస్ పర్యవేక్షణలో నాలుగేళ్లుగా మైదానంలో సాధన చేస్తున్నారు. ఇటీవల జరిగి క్రీడల్లో ఇందు పాల్గొని బంగారు పతకం సాధించింది. కర్నాటక రాష్ట్రంలోని ఉడిపిలో ఈ నెల 10, 11, 12 తేదీల్లో జరిగే నేషనల్ యూత్ క్రీడా పోటీలకు ఎంపికైంది. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక సమస్యతో ఇబ్బందులుపడుతున్నారు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి ఆర్థిక సాయం చేస్తే నేషనల్ పోటీల్లో పాల్గొంటామని క్రీడాకారిణి ఇందు వేడుకుంటున్నారు. ఆర్థిక సాయం చేయాలనుకునే దాతలు ఎవరైనా ఉంటే... క్రీడాకారిణి తండ్రి మాలోత్ రాము - 9010842190 నంబర్‌కు ఫోన్‌పే, గూగూల్ పే ద్వారా పంపించగలరని వారు కోరుతున్నారు.



## ఈ నెల 13వరకు 30పోలీస్ యాక్ట్ అమలు

**పోలీస్ కమిషనర్**

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 5, ప్రభాతవార్త ః



శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి 2023, ఈ నెల 13వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 30పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంక్షలు అమలులో ఉన్నందున అనుమతి లేకుండా ఏలాంటి సభలు, ర్యాలీలకు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. గుంపులుగా తిరగటం నిషేదం ఉన్న నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ పరిధిలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 30పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. డీజెలకు అనుమంతి లేదు, నివాస, వాణిజ్య ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో పగటి, రాత్రి సమయాలలో పరిమితులకు మించి శబ్దాన్ని ఉత్పత్తి చేస్తున్న డీజెలతో ఊరేగింపులు చేస్తూ పిల్లలు, వృద్దులు, రోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు తీవ్ర అసౌకార్యాన్ని కలిగిస్తున్న డీజెలకు అనుమతి లేదని తెలిపారు. ఈ ఉత్తర్వును ఉల్లంఘించిన వారిపై మెట్రో పాలిటన్ సీటీ పోలీస్ యాక్ట్ 2016 ఐపీసీ 188, యు/ఎస్ 76 శిక్షకు బాద్యత వహిస్తారని పేర్కొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- అదనపు సీనియర్ సివిల్ జడ్జి నీరజ**

కొత్తగూడెం లీగల్, మార్చి 5 - ప్రభాతవార్త:



ఏ రంగమైనా ఉన్నత శిఖరాలను అదిరోహించడానికి నారీమణులు నేడు తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా నిర్మాణ రంగం నుంచి నింగిలోకి... దూసుకుంటూ విజయాలు సాధిస్తున్నారని కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి నీరజ అన్నారు. కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర ప్రసాద్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉమెన్స్ కాలేజీలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతీ రంగంలో మహిళలు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, వారి హక్కుల గురించి అవగాహన కల్పించారు. స్త్రీలను గౌరవించేందుకు ప్రతీ సంవత్సరం మార్చి 8న మహిళా దినోతనసవం జరుపుకుంటారని అన్నారు. మహిళల స్థితిగతులను బలోపేతం చేయడానికి భారత రాజ్యాంగం వారికి కొన్ని హక్కులను కలినపంచిందని అన్నారు. బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, డీడబ్ల్యూవో స్వర్ణలత లెనీనా, సీనియర్ న్యాయవాది రమేష్ కుమార్ మక్కడ్, పురుషోత్తంరావు, గాదె సునంద, మెండు రాజమల్లు, సాధిక్ పాషా, కాసాని రమేష్, శాంత, మారపాక రమేష్, షీటీం ఎస్సై రమాదేవి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శైలజ, ఏవో చంద్రశేఖర్, శ్రీలత, నాగస్రవంతి, జ్యోతి విశ్వకర్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.



# సంక్షోభంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ

**నిరుద్యోగ కోరల్లో యువత**
**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పోటు ప్రసాద్**

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 5, ప్రభాతవార్త

పాలకుల వైఖరితో ప్రభుత్వ విద్యావ్యవస్ద సంక్షోభంలోకి కూరుకుపోయిందని పాలకులే ప్రైవేట్, కార్పొరేటర్ విద్యను ప్రోత్సహిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పోటు ప్రసాద్ ఆరోపించారు. ప్రభుత్వ విద్యను క్రమేపీ నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి ప్రజలకు విద్యను దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. ఏఐఎస్ఎఫన రాష్ట్ర సమితి సమావేశం స్దానిక సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పోటు ప్రసాద్ మాట్లాడుతూ... భారతదేశంలోని పెడరల్ సూత్రాలకు భిన్నంగా ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా బీజేపీ నూతన జాతీయ విద్యా విధానాన్ని తెరమీదకి తెచ్చిందన్నారు. 21వ



శతాబ్దంలో శాస్త్ర సాంకేతికరంగాల్లో సమాజం పురోగమిస్తున్న క్రమంలో మధ్యయుగం నాటి చాందస వాదాన్నిపాఠ్యాంశాలుగా చేసేందుకు బీజేపీ ప్రయత్నింస్తుందని ప్రసాద్ ఆరోపించారు. మతం, కులం ద్వారా లబ్ధిపొదాలనుకునే బీజేపీ దానిని విద్యార్థులకు ప్రాథమిక స్దాయి నుంచే నేర్పించే కుట్రకు పాల్పడుతుందన్నారు. క్రమేపీ ప్రభుత్వం విద్య నుంచి వైదొలగేందుకు ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. యుజీసీ రద్దు మొదలు ప్రతి విషయంలోను ప్రభుత్వ విద్యా వ్యతిరేక వైఖరి స్పష్టమౌతుందన్నారు. ఇప్పుడు విద్యా, వైద్యం లాభసాటి వ్యాపారాలుగా మారాయని ప్రసాద్ ఆరోపించారు. ఓ దశాబ్ద కాలం తర్వాత ప్రభుత్వ విద్య కనబడదని, ఇప్పటికే ప్రాథమిక స్దాయిలో పాఠశాలల కుదింపు లేదా ఎత్తివేత ప్రారంభమైందన్నారు. విద్య విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ దొందూ దొందేనని నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమైయ్యా యన్నారు. దేశ వ్యాప్తంగా విద్యా రంగంలోని ఖాళీలను పూర్తి చేయకుండా బోధన ఏలా సాధ్యమౌవుతుందని ప్రసాద్ ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలపై పోరాటాలు చేసి ప్రభుత్వ విద్యా పరిరక్షణకు ఏఐఎస్ఎఫ్ ముందు వరుసలో నిలబడాలని అందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రసాద్ పిలుపు నిచ్చారు. విద్యార్ది పోరాటాలే ప్రభుత్వ గతిని మార్చగలవని ఆయన స్పష్టం చేశారు. ఈ కౌన్సిల్ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రావి శివరామకృష్ణ, ఎస్ఎ స్టాలిన్ తదితరులు ప్రసంగించగా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు ఇటికాల రామకృష్ణ, రెహ్మాన్, బరిగల వెంకటేష్, క్రాంతి, రఘురాం, లెనిన్, రాజు, నాగజ్యోతి, జిల్ల నాయకులు మడుపల్లి లక్ష్మణ్, సంతోష్, మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రజానాట్యమండలి కళాకారుడు రాము ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి.

## అకిట్స్‌లో నీట్ పీజీ ఎంట్రెన్స్ పరీక్ష

సుజాతనగర్, మార్చి 5 - ప్రభాతవార్త:

మండలంలోని అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం టీసీఎస్, ఎన్టీఏ ఆధ్వర్యంలో నీట్ పీజీ మెడికల్ ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 96 మంది విద్యార్థులకు కేటాయించగా 91 మంది పరీక్షకు హాజరయ్యారు. ఐదుగురు గైర్హాజరయ్యారు. పరీక్ష సందర్భంగా ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా ఎస్సై తిరుపతిరావు ఆధ్వర్యంలో పరీక్ష బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా కళాశాల యాజమాన్యం ఏర్పాట్లు చేసింది.

